నవతెలంగాణ
మహబూబ్‌నగర్
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

మండలంలోనే పాతుకుపోయిన ఇద్దరు అధికారులు ?

- బాలానగర్ మండల కేంద్రంలో రెండు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న అధికారులు
- ఐదేండ్ల నుంచి విధులు నిర్వహిణ
- ఎందుకు మార్చడం లేదు: ప్రజలు రైతులు

నవతెలంగాణ-బాలానగర్

ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వ ఉద్యోగులను ప్రభుత్వం బదిలీ చేస్తూ ఉంటారు. బాలానగర్ మండల కేంద్రంలో రెండు ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఇద్దరు అధికారులు ఐదు సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నారు. వారిని ఎందుకు మార్చడం లేదని మండలంలోని ప్రజలు తెలిపారు. వివిధ శాఖలో పనిచేస్తున్న అధికారులను రెండు సంవత్సరాలకు ఒకసారి బదిలీ చేస్తున్నప్పటికీ ఈ రెండు శాఖల అధికారులను ఎందుకు మార్చడం లేదని ప్రజలు రైతులు అన్నారు. ఆ రెండు శాఖల అధికారులు వారి సిబ్బంది కూడా సమయపాలన పాటించకుండా కార్యాలయానికి వస్తున్నారని ప్రజలు తెలిపారు ఇదేమిటని కొందరు ప్రశ్నించగా ఫీల్డ్‌వర్క్‌కు వెళ్లి వస్తున్నామని సమాచారం ఇస్తున్నట్లు తెలిపారు, ఆ రెండు శాఖల అధికారులను మార్చాలని మండల ప్రజలు కోరారు.


నకిలీ విత్తనాలమ్మినట్లు తెలిస్తే ఆ దుకాణాన్ని సీజ్ చేస్తాం : ఏఓ

నవతెలంగాణ- బాలానగర్



నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే ఆ దుకాణాన్ని సీజ్ చేస్తామని మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ మండల కేంద్రంలో గల 35 మంది డీలర్లతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో రైతులకు డీలర్ల వద్ద ప్రభుత్వం నిర్ణయి ంచిన ధరలకు మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయా లన్నారు. డీలర్లు రైతులకు లూజు విత్తనాలు అమ్మరాదన్నారు. నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే ఆ దుకాణాన్ని సీజ్ చేయడం జరుగుతుందని ఆయన సూచించారు. పత్తి,మొక్కజొన్న, సద్దలు, జొన్నలు, పెసర్లు,వేరుశనగ, పలు విత్తనాలు ఇవ్వాలని పలు కూరగాయల పలు కూరగాయల విత్తనాలు కూడా రైతులు అడగిన సరఫరా చేయాల్సిందిగా కోరారు.

28న గ్రంథావిష్కరణ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

తొలి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, తెలంగాణ జాతి వైతాళికులు, ప్రసిద్ధ పరిశోధకులు సురవరం ప్రతాపరెడ్డి జయంతిని పురస్కరించుకుని ఈ నెల 28న గ్రంథా విష్కరణ చేయనున్నట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో గల మెట్టుగడ్డలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లో ఉదయం 10 గంటలకు ఈ గ్రంథాన్ని ఆవిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, గ్రంథావిష్కర్తగా తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్. జిల్లెల చిన్నారెడ్డి విచ్చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభాధ్యక్షులుగా ప్రముఖ న్యాయవాది వి. మనోహర్ రెడ్డి, గౌరవ అతిథిగా జిల్లా పరిషత్ చైర్మన్ సల్గుటి స్వర్ణసుధాకర్ రెడ్డి, విశిష్ట అతిథిగా మహబూబ్ నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక అతిథిగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి పాల్గొంటారన్నారు. ఆత్మీయ అతిథులుగా గ్రంథ సంపాద కులు,తెలంగాణ భాషా సాంస్కృతిక మండలి అధ్యక్షులు డా. గంటా జలంధర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ రెండోరోజు పరీక్షలు

- డీఐఈఓ
- ఆంగ్ల పరీక్షలకు 158 మంది గైర్హాజరు



ఫైల్ ఫోటో

నవతెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా శనివారం ఇంటర్మీడియేట్ ప్రథమ, ద్వితీయ సం. సప్లమెంటరీ పరీక్షలు రెండోరోజు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి డా. శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో రెండో రోజు ప్రథమ, ద్వితీయసం. ఇంగ్లీష్ పరీక్ష నిర్వహించామన్నారు. 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం మొత్తం 1798 మంది విద్యార్థులకు గాను 1689 మంది హాజరయ్యారు. 109 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ప్రథమసం. 1535 జనరల్, 154 ఒకేషనల్ విద్యార్థులున్నారు. రెండవ సంవత్సరం మొత్తం 558 మంది విద్యార్థులకు గాను 509 మంది హాజరయ్యారు. 490 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. హాజరైనవారిలో మొత్తం ద్వితీయ సం.461 జనరల్, 48 ఒకేషనల్ విద్యార్థులున్నారు.రెండో రోజు డీఈసీ బృందం పలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. కేంద్రాల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సూచనలు చేశారు. ఇంటర్ బోర్డు నియమనిబంధనల మేరకు పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుండి 5:30 వరకు నిర్వహించారు. తొలి రోజు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా ప్రతి పరీక్ష కేంద్రం వద్ద గట్టి పోలీసు బందోబస్తు కోసం ఏర్పాటు చేశారు. పరీక్ష సమయానికి విద్యార్థినీ, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనేలా తగు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేస్తూ, సమీపంలోని జీరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు చేపటామన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం ఛీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ సీ.యస్, డిపార్ట్మెంటల్ అధికారులు, కస్టోడియన్లు, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్ తదితర అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఫీజు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేటు విద్యాసంస్థల ఫీజు నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ ,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు కిల్లే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి, డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో ఫీజు నియంత్రణ చట్టంపై ఆవశ్యకత రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టం అమలు చేయాలన్నారు. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు హాజరయ్యారని అన్నారు. ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తీసుకొస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు.15 రాష్ట్రాలలో ఫీజు నియంత్రణ చట్టం అమల్లో ఉందన్నారు. వాటిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూడా ఫీజు నియంత్రణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు.ఫీజు నియంత్రణ చట్టం లేనందున ప్రైవేట్ మరియు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నారని వారు తెలిపారు.రాష్ట్రంలో తక్షణమే ఫీజు నియంత్ర చట్టం చేయకపోతే రాష్ట్రంలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు భరత్, ఉపాధ్యక్షులుఈశ్వర్,నాయకులు విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



ఖరారు కాని వ్యవసాయ ప్రణాళిక

- ఖరీఫ్‌కు మరో పక్షం రోజులే
- యంత్రీకరణ, సబ్సీడీ విత్తనాలు అందుబాటులో లేవు
- అరకొర ఎరువులు
- రైతు బంధు సమయానికి వచ్చేది అనుమానమే



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మరో పక్షం రోజుల్లో ఖరీఫ్ వ్యవసాయ పనులు ఊపందుకుంటాయి. ఇప్పటికే దుక్కులు పొతం చేసుకొని రైతులు అదునుకోసం ఎదురు చూస్తున్నారు.ఆధునిక వ్యవసాయం,అధిక దిగుబడుల కోసం అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.పంట సాగుకు అవసరమైనా ఖరీఫ్ ప్రణాళిక నేటికీ సిద్ధం కాలేదు. యంత్రీకరణ, రైతు బంధు, సబ్సీడీ విత్తనాల విషయంలో ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు ఎటువంటి ఆదేశాలు రాలేదని అధిరారులు తెలిపారు.అకాల వర్షాలు కురిసితే... రైతులు సాగుపై ఎటువంటి దృష్టి పెట్టాలో అవగహన కల్పించడం లేదు.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 17 లక్షల ఎకరాలు సాగయ్యేది. పెరిగిన వనరుల దృష్ట్యా 23 లక్షల ఎకరాలకు పైగానే సాగు చేస్తున్నారు. పెరుగుతున్న సాగును దృష్టిలో ఉంచుకొని రైతులకు సహకరించాల్సింది పోయి ఇప్పిటికీ ఖరీప్‌పై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేక పోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

సాగు ప్రణాళిక ఏది

జిల్లాలో ఖరీఫ్ సమయం సమీపిస్తున్నా..రైతులకు ఎటువంటి సహాయ సహకారాలు అందడం లేదు. ప్రతి ఏటా సాగు వ్యయం రెట్టింపు అవుతోంది. విత్తనాలు, కూలీలకు ఎరువులతో పాటు దుక్కులు చదును చేయడానికి ఎకరాకు రూ. 50 వేలకు పైగానే అవుతోంది. ఆధునిక వ్యవసా యానికి యంత్రాల అవసరం ఎంతైనా ఉంది. ట్రాక్టర్లు, హర్వేస్టర్‌తో పాటు పంట చేతికి వచ్చే సమయం లో అనేక పరికరాలను ఉప యోగిస్తారు. రైతులకు యంత్రీ కరణ పరికరాలు ఉపయోగించాలని చెబుతున్నారు తప్ప వాటిని సబ్సీడీల ద్వారా సరఫరా చేయడం లేదు. ముఖ్యంగా ప్రతి ఏటా రైతుబంధు జూన్ మొదటి వారంలోనే ఇచ్చేవారు. ఈసారి రబీలో వేయాల్సిన డబ్బులే ఇప్పటి వరకు జరిపారు. ఇక ముందు వేస్తారో కూడా తెలియదు. రైతు బంధు వస్తే... పెట్టుబడులకు కొంత ఊరట కలిగేది. వీటితో పాటు కోర్టు కేసులు, హత్యలు, వివాస్పద భూములకు రైతుబీమా ఇవ్వకపోవడం వల్ల చనిపోయిన రైతు కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వీరిని ఆదుకోవాల్సిన బాద్యత ప్రభుత్వంపై ఉంది. ముఖ్యంగా పెరిగిన పెట్టుబడుల కనుగుణంగా పంట రుణాలను సైతం పెంచాల్సి ఉంది ఇప్పటివరకు రైతుకు సంబంది ంచిన పథకాలు ఏవీ అందలేదు.

ఖరీఫ్ సాగుపై అధికారులు దృష్టి సారించాలి

ఇప్పటికే రైతులు దుక్కులు దున్ని ఖరీఫ్ సాగుకు సిద్ధమైయ్యారు.ముఖ్యంగా అకాల వర్షాలు పడితే ముందస్తు విత్తనాలు వేసే అవకాశాలున్నాయి. ఇప్పటికైనా రైతులకు విత్తనాలు ఏ సమయంలో వేయాలో అవగహన కల్పించాలి. రాయితీలు, సబ్సీడీలు, రైతు బంధు వంటివి ఇవ్వాలి. లేనిచో పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడి రైతులు నష్టపోయే అవకాశాలు ఉన్నాయి.

బాల్‌రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

ఆధునిక వ్యవసాయం ద్వారానే అధిక దిగుబడులు వస్తాయని అధికారుల సూచనలు బాగానే ఉన్నాయి.కాని యంత్రీకరణ పరికరాలు లేకుండా వ్యవసాయం ముందుకు సాగదు.పంట రుణాలు, సబ్సీడీ విత్తనాలు రైతుబందు వంటి పథకాలు అమలు చేయకపోవడం వల్ల ఖరీఫ్‌పై తీవ్ర ప్రభావం పడే అవకాశాలున్నాయి.రేపు జరిగే మంత్రివర్గ సమావేంలోనైనా రైతులకు సంక్షేమ పథకాలు అమలు చేసేలా ప్రకటన వస్తోందని ఆశతో ఎదురు చూస్తున్నారు.మొదటి ప్రాధాన్యత రంగంగా గుర్తించి వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

ఇప్పటివరకు ఖరీప్ ప్రణాళికలో యంత్రాలు గురించి రాలేదు.

మాకు పోయిన సారి వచ్చిన నిబంధనలే ఉన్నాయి. కొత్తగా ఏమీ రాలేదు. యంత్రీకరణ, విత్తన సబ్సీడీలు ఏమీ లేదు.జీనుగకు 60 శాతం సబ్సీడీ ఉంది.విత్తనాలు సైతం అందుబాటులో ఉన్నాయి.

వెంకటేష్
జిల్లా వ్యవసాయ అధికారి మహబూబ్‌నగర్

సమస్యల సాధనకు పోరాటాలే మార్గం

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ అన్నారు.శనివారం మహబూబ్ నగర్ పట్టణ సీఐటీయూ రాజకీయ శిక్షణ తరగతులు జిల్లా కార్యాలయంలో బి చంద్రకాంత్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం పోరాటాలే మార్గమన్నారు.దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ కార్మిక చట్టాలను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందన్నారు.

పెట్టుబడుదారుల లాభాలే లక్ష్యంగా వ్యవహరిస్తుందని, అందుకే పని గంటలు పెంచడం వారి లాభాల పెంపు దలకై కార్మిక చట్టాలను తుంగలో తొక్కడం, కార్మిక వర్గ శ్రమను దోచుకొని పెట్టుబడిదారులు కార్పొరేట్ దారులుగా మారుతున్నారని తెలిపారు. యాజమాన్యాలే కార్మిక సంఘాలను శాసించే స్థాయికి పాలకులు యాజ మాన్యాలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.అనంతరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి బీజేపీ పాలక వర్గాలనుస్తరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సమైక్య పోరాటాలు చేయాలన్నారు. పాలకవర్గాలు పెట్టుబడిదారులు మిళితమై కార్మిక శ్రమ శక్తిని హరిస్తున్నారని, కార్మిక శ్రమ తో వేలకోట్లు సంపాదిస్తున్న కార్పొరేట్ దారులు వారికి అనుకూలంగా పాలకవర్గాలపై ఒత్తిడి చేసి చట్టాలను మార్చుకుంటున్నారని తెలిపారు. కార్మిక వర్గం చైతన్యవంతంగా పోరాటాలు నిర్వహించి పాలకవర్గాలను పెట్టుబడి దారులను వెనక్కి నెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలన్న ,సీఐటీయూ పట్టణ కన్వీనర్ రాజకుమార్ హమాలీ సంఘం నాయకులు గోనేల ఆంజనేయులు, గోనెల రాజు ,గోకరి నరసింహులు, కృష్ణయ్య ,ఫంక్షన్ హాల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీను,శివ,ఆనంద్‌గౌడ్, మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు సిద్దమ్మ,అంజమ్మ, ఖైరునిశబేగం, ఏనుగొండ హమలీ సంఘం నాయకులు సాయిలు, సీడబ్ల్యూసీ గోదాం నాయకులు కేశన్న పాల్గొన్నారు.

రక్త మొడుతున్న రహదారులు..!

- కల్వకుర్తి పరిసరాలలో అధికమవుతున్న ప్రమాదాలు



ఫైల్ ఫోటో

నవతెలంగాణ -కల్వకుర్తి

కల్వకుర్తి పరిసర ప్రాంతాలలో రహదారులు రక్తముడుతున్నాయి. ప్రతిరోజు ఏదో ఒకచోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రమాదంలో కొంతమంది తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మరి కొంతమంది క్షతగాత్రులుగా మిగిలిపోతున్నారు. కల్వకుర్తి హైదరాబాద్ ప్రధాన రహదారి తో పాటు కల్వకుర్తి శ్రీశైలం, కల్వకుర్తి జడ్చర్ల రహదారులు నిత్యం ప్రమాదాలతో రక్తం అవుతున్నాయి. గత మూడు రోజుల వివాదలోనే దాదాపు 5 రోడ్డు ప్రమాదాలు జరిగాయి. రెండు రోజుల క్రితం తాండ్ర గేటు సమీపంలో రెండు కార్లు ఢీకొని దాదాపు పది మంది తీవ్రంగా గాయపడ్డారు. అందులో ఇద్దరి మహిళల పరిస్థితి విషమంగా ఉంది. వెల్దండ గేటు సమీపంలో మంగళవారం రాత్రి కారు ఆటోను ఢీకొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న ఏడుగురు రైతులు తీవ్రంగా గాయపడ్డారు. పత్తి విత్తనాలు కొనుగోలు చేసి వెల్దండ మండలంలోని పడమటి తండాకు వెళ్తుండగా వెల్దండ గేటు వద్ద కారు అతివేగంగా వచ్చి ఆటోని ఢీ కొట్టింది ఆ సమయంలో ఆటోలో 12 మంది రైతులు ఉన్నారు. బుధవారం కొండారెడ్డిపల్లి గేటు సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగిన ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు.

-తాండ్ర, కొండారెడ్డి పల్లి గేటు మధ్య తరచు ప్రమాదాలు

తాండ్ర గేటు కొండారెడ్డిపల్లి గేటు మధ్య తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. నెలరోజుల వ్యవధిలోనే పనికి పైగా ప్రమాదాలు జరిగి పలువురు మృతి చెందారు. పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రయత్నిస్తున్నప్పటికీ ఉపయోగం లేకుండా పోతుంది. తాండ్ర గేటు సమీపంలో వాహనాల వేగాన్ని నిలువరించేందుకు భారీ కేడ్లు ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. రోడ్లపై వాహనాల సంఖ్య రోజురోజుకు పెరగడమే కాకుండా వాహనదారులు వేగంగా వెళ్లడం మరో వాహనానికి ఓవర్ టెక్ చేయడం లాంటి కారణాలవల్ల ప్రమాదాలు జరుగుతున్నాయనే అభిప్రాయం ఉంది. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అకాల వర్షానికి అతలాకుతలం..



మహబూబ్‌నగర్‌లో..

- ఈదురు గాలులకు ఉద్యాన పంటల నష్టం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే
- గాల్లోకి లేచిన సోలార్ ప్లేట్లు, రైతు మహిళలకు గాయాలు



అచ్చంపేటలో..



ఉప్పునుంతలలో..

నవతెలంగాణ-అచ్చంపేట

అకాల వర్షానికి ఈదురు గాలులకు నల్లమల్ల ప్రాంతం అచ్చంపేట నియోజకవర్గం లో రేకుల షెడ్లు, విద్యుత్ స్తంభాలు, పెద్ద పెద్ద వృక్షాలు, ఉద్యాన పంటలు నేలకూలాయి. అతలాకుతలం.. అయ్యింది. విరిగిన విద్యుత్ స్తంభాలను, వృక్షాలను సంఘటన స్థలాన్ని స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ పరిశీలించారు. మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో నిన్న సాయంత్రం భారీ ఈదురు గాలులు, వర్షం వలన గ్రామంలో భారీ వృక్షాలు విరిగిపడడం జరిగింది, విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. ఆగ్రామంలో జరిగిన ప్రమాద స్థలాన్ని ఎమ్మెల్యే సందర్శించి ప్రజలకు భరోసా ఉంటూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. జరిగిన నష్టం నివారణ చర్యలపై సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే విద్యుత్ లైన్ల పునరుద్ధరణ, విరిగిపడిన చెట్లను తొలగించాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. రాయచోడి గ్రామంలో 2000 బొప్పాయి చెట్లు విరిగిపోయాయి. అకాల వర్షాల దాటికి అచ్చంపేట, ఉప్పునుంతల, చుట్టుపక్కల పరిసరాల గ్రామాల్లో చాలా ఇంటి పైకప్పులు ధ్వంసం అయ్యాయి. అకాల వర్షాలు దాటిని ఏటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సూచించారు.

ఉప్పునుంతల : ఉప్పునుంతల మండలంలోని రాయిచెడు గ్రామానికి చెందిన గొడుగు లింగమ్మ తన వ్యవసాయ పొలంలో పనిచేస్తున్న సమయంలో కస్మికంగా ఏర్పడ్డ గాలి దుమరానికి తన కోళ్ల షెడ్డు రేకులు అమాంతం ఎగిరిపోయాయి. కొన్ని కోళ్లు మృత్యువాత చెందాయి పక్కనే పొలం పనులు చేసుకుంటున్న తను గాలి ధాటికి 30 మీటర్ల మేర దొర్లుకుంటు వెళ్ళటం వల్ల ఆమె కాలు విరిగి ఆసుపత్రి పాలయ్యింది. అదే గ్రామానికి చెందిన కోర్ర రూప్లా నాయక్ కు చెందిన గుడిసె పూర్తిగా ధ్వంసమై గాలికి కొట్టుకుపోయిందని ఆ రైతు ఆవేదన వ్యక్తం చేశారు. కరెంటు స్తంభాలు విరిగి శుక్రవారం నుండి శనివారం సాయంత్రం వరకు కూడా కరెంటు సమస్య తీరలేదన్నారు. పెద్ద పెద్ద చెట్లు విరిగి తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. శనివారం ఉదయం ఉప్పునుంతల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.అదే విధంగా రాయిచెడు, సూర్య తండా,పిరాట్వానిపల్లి, తాడూర్ గ్రామాల్లో 27 11కేవీ,35 ఎల్టీ స్తంభాలు విరిగినట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. రోజంతా రిపేర్లు చేసి విద్యుత్ అందించేందుకు అధికారులు శ్రమించినట్లు తెలిపారు.అదే విదంగా అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన బూరం రాములు ఇల్లు పైకప్పు డామేజ్ కావడం వల్ల సుమారు 80 వేలు ఆస్తి నష్టం వాటిల్లిందని తెలిపారు. అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన విరోజు శ్యాంసుందర్ కు చెందిన ఇల్లు డామేజ్ విలువ సుమారు మూడు లక్షలు ఉంటుందని అదే గ్రామానికి చెందిన తాళ్ల నిరంజన్ ఇల్లు డామేజ్ విలువ 60 వేలు ఉంటుందని తెలిపారు.రాయి చెడు గ్రామానికి చెందిన గొడుగు లింగమ్మకు చెందిన కోళ్ల ఫారం డామేజ్ విలువ సుమారు లక్ష రూపాయలు ఉంటుందని మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రెడ్డి పంచనామ నిర్వహించి అంచనా విలువ తెలిపారు. ప్రభుత్వం అధికారులు ఈదురు గాలులతో సంభవించిన నష్టాన్ని గ్రామాలను సందర్శించి నష్టాన్ని అంచనా వేసి బాధితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం చెల్లించాలని బాధితులు కోరుతున్నారు.



ఉప్పునుంతలలో..



అచ్చంపేటలో..



ఉప్పునుంతలలో..

పిడుగు పడి ఆవు మృతి..

నవ తెలంగాణ- వెల్దండ



మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం సాయం త్రం నుండి రాత్రి వరకు విచిన గాలులు , వర్షం ఉరుములు మెరుపు లతో కూడిన వర్షం పడింది. దీంతో మండల పరిధిలోని చోక్కనపల్లి గ్రామానికి చెందిన ద్యాప చంద్రారెడ్డి చంద్రారెడ్డి కి చెందిన పశువు పిడుగు పడి మృతి చెందింది. పశువు విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాల కారణంగా పలువురి రైతుల పశువులు కోల్పోతున్నారని ప్రభుత్వపరంగా వీరికి ఆర్థిక సహాయం అందించాలని మండల రైతులు కోరుతున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com

బాలరాజును ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ - వనపర్తి రూరల్



హైదరాబాద్ గచ్చిబౌలి బి కేర్ హాస్పిటల్ చికిత్స పొందుతున్న ఖిల్లా గణపురం మండలం పర్వతాపూర్ గ్రామానికి చెందిన బాలరాజును వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి, సాయిచరణ్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మెగా రెడ్డి మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశించారు కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని అందించారు ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, వారికి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందే విధంగా చేస్తానని తెలిపారు.

ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, పరిష్కరించాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ధరణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి ధరణి దరఖాస్తుల పరిష్కార పురోగతిని ఆన్‌లైన్లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి దరఖాస్తులను ఆర్డిఓ లాగిన్ కు వచ్చిన ధరణి దరఖాస్తులను క్షుణ్ణంగా అధ్యయన చేసి ఎప్పటికప్పుడు కలెక్టర్ లాగిన్ కు పంపించాలని ఆయన సూచించారు. ఆయన వెంట ఆర్డిఓ పద్మావతి , ఆర్డీవో కార్యాలయ సిబ్బంది ఉన్నారు

గడువులోగా ఇవ్వని మిల్లర్లు డబ్బులు కట్టాలి

నవతెలంగాణ - వనపర్తి రూరల్

సీఎంఆర్ కు సంబంధించిన బియ్యం రబీ 2020- 21 ఖరీఫ్, 2021 బి22 కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం ఎఫ్సిఐ కి నిర్దీత గడువులోగా ఇవ్వని మిల్లర్లు వెంటనే ప్రభుత్వానికి డబ్బులు కట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ మిల్లర్లను ఆదేశించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో దాన్యం సేకరణ పై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రబీ సీజన్ సంబంధించి 20-2021 ఖరీఫ్ 2021 -22 కు సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ ధాన్యం ఎఫ్‌సిఐ కి సకాలంలో ఇవ్వనందున తీసుకున్న దాన్యం కీ సంబంధించి ప్రభుత్వానికి డబ్బులు జమ చేయాలని లేని పక్షంలో రెవెన్యూ రికవరీ ఆక్ట్ ద్వారా ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందన్నారు.2022- 23, 2023- 24 సంబంధించిన మిల్లర్ల నుండి ఇవ్వాల్సిన దాన్యం యుద్ధ ప్రాతిపాదికన ఎఫ్‌సిఐకి అందించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం నుంచి వరి ఇచ్చినందున మిల్లు ఆడించి బియ్యం ఇవ్వాల్సిన బాధ్యత మిల్లర్లపై ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నగేష్ ,సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, డియ్యం సివిల్ సప్లై ప్రవీణ్, మిల్లర్లు, సివిల్ సప్లై సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఖాళీ ఇంటికి అధిక కరెంట్ బిల్లు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



ఎన్టీఆర్ కాలనీ 25 వ వార్డు లో నివాసం ఉంటున్న నందిమల్ల రాములు భార్య నందిమల్ల రత్నమ్మ మీటర్ నెంబర్ 103819655 గల ఇంటికి జనవరి నెల బిల్లు 251 ఫిబ్రవరి బిల్లు 258 మార్చి 75 గా వచ్చాయి వీటికి సంబంధించిన బిల్లును చెల్లించడం జరిగిందని ఏప్రిల్ నెలలో 680 వచ్చినయాని ఏప్రిల్ నెలలో 15 రోజులు ఇల్లు ఖాళీ చేసి కరెంటు కూడా వాడలేదని ఖాళీగా ఉన్న ఇంటికి అంత బిల్లు ఏ విధంగా వస్తుందని ఇంటి యజమాని నందిమల్ల రాములు సోషల్ వర్కర్ అధికారులను అడిగారు దానికి గాని సంబంధిత అధికారులు మీయొక్క మీటర్ రీడింగ్ తీసుకొని రావాలని చెప్పారని నాకు ఈ మీటర్ బిల్లు ఇవ్వడం లేదని మీటర్ రీడింగ్ నాకు ఎలా తెలుస్తుందని కావున ఏ మీటర్ బిల్లుపై విచారణ చేసి నాకు సరైన బిల్లు ఇవ్వాలని ఆయన సంబంధిత అధికారులను కోరుతున్నారు ప్రభుత్వం 200 లోపు యూనిట్లు కరెంటు వాడుకున్న పేదవారికి జీరో బిల్లు ఇస్తామని చెప్పి అది ఎందుకు అమలు కావడంలేదని ఆయన ప్రశ్నించారు దీనిపై తగిన చర్య తీసుకుని సరైనటువంటి బిల్లు ఇవ్వాలని ఆయన కోరారు

'ఉపాధి హామీపై కేంద్రం నిర్లక్ష్యం వీడాలి '



నవతెలంగాణ - ఆత్మకూర్

ఉపాధి హామీపై నిర్లక్ష్యం కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మేకల ఆంజనేయులు ఎస్ రాజు పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధిహామీ సమస్యలపై ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాలలో ఉపాధి హామీ చట్టంపై పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ప్రతి సంవత్సరం ఈ పథకానికి తక్కువ నిధులు కేటాయిస్తూ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు కూలీలకు కనీస సౌకర్యాలు అయినటువంటి టెంట్లు మెడికల్ కిట్లు పలుగు .పార ఇవ్వలేని స్థితికి వెళ్లిందని మెట్లు వాచర్ల సమస్యలు పరిష్కరించాలని సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు భవిష్యత్తులో ఈ చట్టాన్ని వ్యవసాయ కూలీలు పేదలంతా రక్షించుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ జిల్లా కమిటీ సభ్యులు దేవన్న తదితరులు పాల్గొన్నారు.


చంద్రగడ్ ఎంపీటీసీ సెగ్మెంట్ లో కలపాలి



నవతెలంగాణ- అమరచింత

అమరచింత మండలంలోని కిష్టం పల్లి, నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామాలను చంద్రగడ్ గ్రామ ఎంపీటీసీ సెగ్మెంట్ లో కలపాలని మూడు గ్రామాల రాజకీయ నాయకులు శనివారం అమరచింతలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు కు వినతి పత్రం సమర్పించారు. గతంలో మస్తీ పూర్ ఎంపీటీసీ సెగ్మెంట్ కు కిష్టంపల్లి, నందిమల్ల ఎక్స్ రోడ్ల గ్రామాలు కలిసి ఉన్నావని తెలిపారు. ఎంపిటిసి సెగ్మెంట్ కు దూరంగా ఉండటం వల్ల ఇబ్బందులు కలుగుతున్నామని ఆయా గ్రామ ప్రజలు విచారం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో చంద్రఘడ్ ఎంపీటీసీ స్థానం లో కిష్టంపల్లి, నందిమల్ల క్రాస్ రోడ్డులను కలపాలని డిమాండ్ చేస్తూ కోరారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత



నవతెలంగాణ- వనపర్తి రూరల్

రేవల్లి మండలం కేశంపేట గ్రామంలో మల్లేష్ తండ్రి బాలయ్య మరణించారు. విషయాన్ని కేశంపేట్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలాల ఇన్చార్జి షీలా రెడ్డికి తెలుపగా ఆయన ఎమ్మెల్యే మెగా రెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన మల్లేష్ కుటుంబానికి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయన వెంట బాదెపల్లి సురేష్ గౌడ్,నాగిశెట్టి నాగశేషి వెంకటయ్యగౌడ్ ,వేణు, బంకలి, నరసింహ కాశన్న మేస్త్రి కురుమయ్య తదితరులు ఉన్నారు

నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- డీలర్ షాపుల్లో రిజిస్టర్ బిల్ బుక్కు లు పక్కగా నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్



నవతెలంగాణ - వనపర్తి రూరల్

రైతులకు నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని విత్తనాలు ఎరువుల డీలర్ షాపులలో రిజిస్టర్ బిల్ బుక్కులు పక్కగా నిర్వహించాలని రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా అధిక లాభసాటి వ్యవసాయం చేసుకునే విధంగా వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అన్నారు. శనివారం నాడు ఐడిఓసి సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాలు ఎరువుల డీలర్లులకు అవగాహన కల్పించారు.రైతులు కష్టపడి లాభదాయక వ్యవసాయం చేసేందుకు కృషి చేస్తారని రైతులకు వ్యవసాయ అధికారులు డీలర్లు సరైన సలహాలు సూచనలు ఇచ్చి నాణ్యమైన విత్తనాలు ఎరువులు వాడే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. సేంద్రియ ఎరువులైన మొలాసిస్ ఆధారిత ఎరువులు, పచ్చ రొట్ట, చెరువు మట్టి వంటి ఎరువులు అధికంగా వాడి భూసారం పెంచే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసా అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల పొలాలు పరిశీలించి ఎలాంటి పంటలు వేయాలి పాటించాల్సిన పద్ధతులు అనేవి రైతులకు వివరించాలని ఆయన ఆదేశించారు. వ్యవసాయ అధికారులు రైతుతో ఒక అను బంధాన్ని ఏర్పరచుకొని గత సంవత్సరం సాగు చేసినటువంటి పంట వాటి దిగుబడి పొలం యొక్క తీరును తెలుసుకొని లాభసాటి పంట దిగుబడి వచ్చే విధంగా రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. డీలర్లకు ప్రభుత్వం తరఫున కచ్చితంగా ప్రోత్సాహం ఉంటుందని నిబంధనలు పాటించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. సబ్సిడీ ఎరువులను కచ్చితంగా ఈ పాస్ మిషన్ ద్వారా మాత్రమే అమ్మాలని ప్రతి డీలర్ షాపులో స్టాక్ రిజిస్టర్ బిల్ బుక్ రైతులకు చెరువుల సరఫరా రిజిస్టర్లు విధిగా నిర్వహించాలన్నారు.

వ్యవసాయ అధికారులు ప్రతి డీలర్ షాపును సందర్శించి రిజిస్టర్లు పరిశీలించి రోజు వారి నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని ఆయన ఆదేశించారు ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్ మాట్లాడుతూ దళారులు రైతుల వద్దకు వచ్చి తక్కువ ధరకు మేలు రకం విత్తనాలు ఇస్తామని ప్రచారం చేస్తుంటారని అలాంటి వారిని రైతులు నమ్మవద్దని విత్తన ప్యాకెట్ ప లేబుల్ లేకుండా ప్యాకింగ్ లేకుండా ఉన్న విత్తనాలను తీసుకోవద్దని అలాంటి వారు ఎవరైనా వస్తే వెంటనే కేసులు చేయాలని తెలిపారు వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన రిజిస్టర్ డీలర్ల నుండి మాత్రమే విత్తనాలు కొనాలని ప్రతి ప్యాకెట్ పై నా లేబుల్తో పాటు కంపెనీ పేరు గడువు పూర్తి తేదీలను పరిశీలించి తీసుకోవాలని ఆయన సూచించారు ప్యాకెట్ సరిగా లేకున్నా లేబుల్ ల తేడా కనిపించిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆయన తెలియజేశారు భేటీ త్రీ పత్తి విత్తనాలను నిషేధించడం జరిగిందని వ్యక్తి పరిస్థితిలో భేటీ త్రీ విత్తనాలు వాడకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఇలాంటి ముఖ్యమైన విషయాల పైన రైతులకు అవగాహన కల్పించాలని వైఎస్ఆర్ విస్తీర్ణ అధికారులను ఆయన సూచించారు డీలర్లు రైతులకు విత్తనాలు ఇచ్చేటప్పుడు బిల్లులపైన రైతు పేరు తండ్రి పేరు ఫోన్ నెంబర్ తో పాటు విత్తన కంపెనీ పేరు క్రమ సంఖ్య తదితర పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీ సంచిత్ గంగ్వార్ వ్యవసాయ ఏడీలు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు డీలర్లు తదితరులు పాల్గొన్నారు

కార్పొరేట్ సంస్థల రక్షణకే బిజెపి ప్రభుత్వం"

- కార్మిక కర్షక హక్కుల హరిస్తున్న కేంద్ర ప్రభుత్వం భారత ప్రజాస్వామ్య పరిరక్షణకే ఉద్యమించాలి.
- సీసీఐ (ఎం ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ

నవతెలంగాణ - అమరచింత

దేశంలో బడా బూర్జువా పెట్టుబడుదారుల అంబానీ ఆదాని లాంటి కుబేరులకు అండగా ఉంటూ వారి సంపదకు కేంద్ర ప్రభుత్వం రక్షణగా నిలిచిందని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ ఆరోపించారు. శనివారం అమరచింత మున్సిపాలిటీలోని మాస్ భవనంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ ఉమ్మడి జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ఉమ్మడి జిల్లా కార్యదర్శి పి అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గత పదేళ్ల బిజెపి ప్రభుత్వం దేశాన్ని అప్పుల ఊబిలో చేసేటట్లు చేసిందని ఆయన విమర్శించారు. దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అప్పజెప్పిందని విమర్శించారు. భారతదేశంలో మతోన్మాదాన్ని పెంచి పోషిస్తూ మత తగాదాలను సృష్టిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేసిన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజలందరూ నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో నల్లధనం ను తెల్లధనంగా మార్చి పేదల ఖాతాలలో 15 లక్షలు డబ్బులు జమ చేస్తానని నరేంద్ర మోడీ ప్రజలను మోసం చేసి దేశ సంపదను కార్పొరేట్లకు అప్పజెప్పారని ఆయన దుయ్యబట్టారు. కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అవలంబిస్తు, కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరిస్తూ సుప్రీంకోర్టు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని హక్కులను హరిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రజలందరూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కై సంఘటితమై ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కే సూర్యం, సిహెచ్ రామచందర్, జిల్లా నాయకులు అరుణ్ కుమార్, సాంబశివుడు, ప్రసాద్, సిరాజు, మండల నాయకులు రాజన్న, సామేల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వేగువంతంగా నడుస్తున్న ఉపాధి పనులు

- జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలికి పని కల్పిస్తున్నాం
- ప్రతి కూలికి 200 నుండి 240 రూపాయాలు కూలీ డబ్బులు చెల్లిస్తున్నాం
- మే 22 వరకు పెండింగ్ డబ్బులు కూలీలకు చెల్లించాం ఏపీఓ కురుమయ్య

నవ తెలంగాణ - పానగల్

పానగల్ మండలంలో ఉపాధి కూలీలు పనులు వేగువంతంగా జరుగుతుందని పాన్గల్ మండల్ ఏపీవో కురుమయ్య అన్నారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పనులు చేస్తున్న కూలీలకు అన్ని వస్తువులు కల్పించామని వారు పేర్కొన్నారు వలసలు పోకుండా గ్రామీణ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి పనులను ప్రతి జాబ్ కార్డు ఉన్న కూలికి కల్పించాలని ఆదేశాల మేరకు పాన్గల్ మండలం2 8 గ్రామ పంచాయతీ లో పని చేస్తున్నప్రతికూలికి పని కల్పిస్తున్నామని వారు పేర్కొన్నారు జనవరి నుండి మే నెల 22వ తేదీ వరకు చేసిన ప్రతి కూలికి పెండింగ్ డబ్బులు చెల్లించడం జరిగిందని పేర్కొన్నారు ప్రస్తుతం చేస్తున్న ప్రతికూలికి మినిమం కూలి 200 నుండి 250 వరకు చెల్లిస్తున్నామని వారు పేర్కొన్నారు కొలతలు ప్రకారం చేస్తే 300 వరకు కూలీ డబ్బులు చెల్లిస్తామని వారు పేర్కొన్నారు పానగల్ మండలంలో ప్రస్తుతం జాబ్ కార్డులు 15533 జాబ్ కార్డులు ఉన్నాయి అందులో ప్రస్తుతం పనిచేస్తున్న కూలీలు 4780 కూలీలు పని చేస్తున్నారు వారు పేర్కొన్నారు జనవరి నుండి మే 22వ తేదీ వరకు చేసిన పెండింగ్ డబ్బులు చెల్లించడం జరిగిందన్నారు ఉపాధి కూలీలకు ఇలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల వసతులు కల్పించినట్లు వారు పేర్కొన్నారు పాన్గల్ మండల కేంద్రంలో అన్ని గ్రామాల్లో నర్సరీలో రైతులకు వివిధ పండ్ల ముక్కలను ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు ఆసక్తి కలిగిన రైతులు పొలములో తోటలు పెంచుకోవడానికి దరఖాస్తులు పెట్టుకోవాలని రైతులకు సూచించారుమా దగ్గర అన్ని రకాల పండ్ల మొక్కలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన రైతులు పొలములో తోటలు పెంచుకోవడానికి దరఖాస్తులు



పెట్టుకోవాలని రైతులకు సూచించారుమా దగ్గర అన్ని రకాల పండ్ల మొక్కలు ఉన్నాయని పేర్కొన్నారు.

4న పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లెక్కింపు

నవతెలంగాణ - వనపర్తి రూరల్



జూన్ 4న జరిగినటువంటి పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్ లెక్కింపును సజావుగా నిర్వహించేందుకు సిబ్బంది తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం నాగేష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు శనివారం నాడు ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో వనపర్తి నియోజకవర్గం కౌంటింగ్ సిబ్బందికి మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సిబ్బంది తమ కౌంటింగ్ బాధ్యతలు నిబంధనలకు అనుగుణంగా నిర్వర్తించాలని కౌంటింగ్ లో సిబ్బంది పాటించాల్సిన నియమాలు కౌంటింగ్ చేసే విధానంపై మాస్టర్ ట్రేట్కనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు విధుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ రమేష్ రెడ్డి కిషన్ నాయక్ కౌంటింగ్ సిబ్బంది కి ప్రొజెక్టర్ ద్వారా శిక్షణను ఇచ్చారు ఈ సమావేశంలో ఏవీఎం నోడల్ అధికారి పూర్ణచందర్ టేబుల్ సూపర్వైజర్లు ,సహాయకులు, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఎల్ఓసిని మాజీ ఎంపీటీసీ దండు నరసింహ అందజేత

నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

నిరుపేదలకు ఎల్ఓసి వరం లాంటిది మాజీ ఎంపీటీసీ దండు నరసింహ నవతెలంగాణ పెద్ద కొత్తపల్లి అనారోగ్యంతో బాధపడుతు చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్న వారికి అలాగే అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురి అయ్యి చికిత్స చేయించుకోలేని స్థితిలో ఉన్నవారికి సీఎం రిలీఫ్ ఫండ్ మరియు ఎల్ఓసిలు ఒక వరం లాంటివని మాజీ ఎంపీటీసీ యువ నాయకులు దండు నరసింహ అన్నారు. శనివారం పెద్దకొత్తపల్లి గ్రామానికి ఆమ్లెట్ గ్రామమైన బాచారం గ్రామానికి చెందిన మొలకల శివ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నాడు ఇట్టి విషయం మంత్రి జూపల్లి దృష్టికి తీసుకువెళ్లగా ఆయన చికిత్స నిమిత్తం పదివేల రూపాయల ఎల్ఓసి మీ మంజూరు చేయించగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు మంజూరు చేయించిన పదివేల రూపాయల చెక్కును బాధితుడు మొలకల శివకు ఎంపీటీసీ దండు నరసింహ అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న



మంత్రి జూపల్లి కృష్ణారావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

బాలపీరు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి



కోడేరు: మండల కేంద్రానికి చెందిన వట్టల బాల పీరు సంవత్సరం క్రితం గుండెపోటుతో మృతిచెందాడు. అయితే నేటికీ సంవత్సరం కావస్తుండడంతో మాజీ ఎంపీపీ కొత్త రామ్మోహన్రావు శనివారం బాల పీరు కుటుంబాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల పీరు కు చిన్నపిల్లలు ఉండడంతో వారి చదువుకు కూడా సహాయం చేస్తారన్నారు. అదేవిధంగా బాల పీరు కు ఇల్లు కూడా లేకపోవడంతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కచ్చితంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండలం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని వారి కుటుంబానికి నివాళులు తెలిపారు.

ఘనంగా ద్వితీయ వార్షికోత్సవ సంబురాలు

- ఆంజనేయ ఆలయానికి విరాళాలు
- పూజలు చేపట్టిన భక్తులు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం మండల కేంద్రములో బారీ ఆంజనేయ విగ్రహ ద్వితీయ వార్షికోత్సవ సంబురాలను శనివారం నాడు గ్రామస్తులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగా వేద పండితులు గోపిస్వామి అధ్వర్యంలో ప్రజలందరూ ఆంజనేయుని విగ్రహానికి పాలాభిషేకాలతో అంగరంగ వైభవంగా ఉత్సవాలను జరిపారు.అంతకు ముందు ఆలయంలో హెూమం చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆంజనేయుని ఆలయ అబివృద్ధికి మదనాపురంకి చెందిన ఎంకే కురుమన్న దంపతులు ఒక లక్ష యాభై ఒక్క వేల రూపాయలు,అధ్యాపకులు కృష్ణకుమార్ ఇరవై ఒక్క వేల రూపాయలు అందజేశారు.ముందుకు వచ్చి విరాళాలు అందించిన వారిని అభినందిస్తూ ఆలయ కమిటీ శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఇంకా ఎవరైనా ఆలయ అబివృద్ధికి దాతలు ఉంటే ముందుకు రావాలని కమిటి సభ్యులు కోరారు.అనంతరం భక్తులకు అన్నదానం చేపట్టారు.

గుండెపోటుతో అనిల్ కుమార్ మృతి

- మృతుని చిత్రపటానికి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నివాళి
- మృతి కుటుంబాన్ని ఎంపీపీ. పరామర్శ

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో ఇటీవల మాజీ సింగల్ విండో చైర్మన్ దేవం పాగ బాలస్వామి సోదరుడు అనిల్ కుమార్ గుండె పోటుతో మరణించాడు. అలాగే అనే గ్రామానికి చెందిన మిద్దె శివ అనే యు వకుడు అనారోగ్యంతో మృతి చెందాడు.శనివారం వారి దశదిన కర్మలకు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ హాజరై వారి చిత్రపటాలకు పూల మాల వేసి నివాళు లర్పించారు. గ్రామ ఎంపీటీసీ రవికుమార్, తిరుమలాపూర్ , సత్యం, చంద్రశేఖర్, శంకర్,ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
ఆదివారం | మే 26, 2024 | www.navatelangana.com



పుట్టినరోజు వేడుకలో వంగ రాజశేఖర్ గౌడ్

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామానికి చెందిన కాటమోని అనిత సత్యం గౌడ్ కుమారుడు హిత్విక్ గౌడ్ పుట్టినరోజు వేడుకకు వారి కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు శనివారం మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరులు కాంగ్రెస్ యువ నాయకులు వంగ రాజశేఖర్ గౌడ్ హాజరై ఆశీర్వదించారు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై



నవతెలంగాణ-వంగూరు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేందర్ శనివారం యువతకు అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫోను ద్వారా వచ్చే మెసేజ్‌లు, లింకులు ఓపెన్ చేసి ఓటీపీ ఇతరులకు చెప్పడంతో మీ ఖాతాలో ఉన్న డబ్బులు మాయమైపోతాయి. కావున అలాంటి వాటిని డౌన్‌లోడ్ చేయకూడదన్నారు. మీ గ్రామాలలో అనుమానాస్పదంగా వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఆటో యూనియన్ సభ్యులు కూడా ఎక్కువ మందిని ఆటోలో ఎక్కించుకొని ప్రజలను ఇబ్బందులకు గురి చేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో యూనియన్ నాయకులు, తదితరులు ఉన్నారు.

ఆస్పత్రిలో శానిటేషన్ సిబ్బందిని పెంచాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అశోక్



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా జనరల్ ఆస్పత్రి శానిటేషన్ సిబ్బంది కొరతతో పూర్తిగా అపరిశుభ్రంగా మారిందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి జి.అశోక్ అన్నారు. శనివారం సీపీఐ(ఎం) బృందం ప్రభుత్వ ఆస్పత్రిని సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆస్పత్రి మొత్తం దుర్గంధ వాసనతో ఉన్నదన్నారు. ఎక్కడి చెత్త అక్కడే ఉంటుందని జిల్లా ఆస్పత్రిగా మారిన తర్వాత రోగుల సంఖ్య కూడా పెరిగిందని, వారికి సరైన సౌకర్యాలు కూడా కల్పించడం లేదన్నారు. ఆస్పత్రికి వస్తే మళ్ళీ ఇంకో రోగంతో వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కనీసం పరిశుభ్రత లేకపోవడంతో రోగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దానిని పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించాలని స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధతో ఆస్పత్రి బాగు కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు మధు, సత్యనారాయణ, సుల్తాన్, తదితరులు ఉన్నారు.

45 రోజులుగా అంబలి కేంద్రం నిర్వహణ



నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో రక్షిత మహిళ సొసైటీ వారి ఆధ్వర్యంలో 45 రోజులుగా అంబలి కేంద్రం నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు వందల మంది పేదలు అంబలి తాగుతూ ఆకలి తీర్చుకుంటున్నారు. శనివారం అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు గంగాపురం రాజేందర్ అమలి కేంద్రాన్ని సందర్శించారు. పేదల కోసం అంబలి కేంద్రం నిర్వహిస్తున్న మహిళా సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి గుండె మల్లేష్, మహిళ కమిటీ సభ్యులు ఉన్నారు.

బస్సును ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

- తీవ్రంగా గాయపడ్డ వ్యక్తి



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయం కమాన్ సమీపంలో ఎదురుగా వస్తున్న బస్సును ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు అచ్చంపేట వైపు నుండి నాగర్‌కర్నూల్ వస్తున్న టీఎస్ 31 టీ 1211 నెంబర్ గల పల్లె వెలుగు బస్సును నాగర్‌కర్నూల్ నుంచి కొల్లాపూర్ చౌరస్తా వైపు వెళ్తున్న టీఎస్ 08 ఎఫ్ ఆర్ 5783 నెంబర్ గల టీవీఎస్ స్పోర్ట్స్ బైక్ ముందర ఉన్న వాహనాన్ని ఓవర్టేక్ చేస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టడంతో వ్యక్తి తీవ్ర గాయాల పాలయ్యాడు. గాయపడ్డ వ్యక్తి బల్మూరు మండలం తుమ్మన్‌పేట గ్రామానికి చెందిన మల్లేష్‌గా స్థానికులు గుర్తించారు. మల్లేష్‌ను స్థానికులు ఆటో సహాయంతో నాగర్‌కర్నూల్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఇట్టి విషయంపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదని తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

పెద్దవిరోజి మరణం సీపీఐకి తీరని లోటు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లా లింగాల మండలం అంబటిపల్లి గ్రామంలో శనివారం లింగాకారి పెద్దవిరోజి మరణించారు. ఆయన మరణం సీపీఐపార్టీకి తీరని లోటని మండల పార్టీ కమిటీ బాధను వ్యక్తపరిచారు. పెద్దవిరోజి ఎన్టీ రామారావు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు అంబడిపల్లి గ్రామానికి ఉపసర్పంచ్‌గా పనిచేశారన్నారు. సీపీఐ పార్టీ అనేది దొరలు, పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించి, అనేక సమస్యలను ఎదుర్కొని నిలబడి, పోరాటాల ద్వారా, సీపీఐ ద్వారా తోపిడి వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడిన వ్యక్తి లింగాకారి పెద్దవిరోజి అని కొనియాడారు. ఈ అంతిమయాత్ర కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్.ఆనంద్‌జి పాల్గొని, పెద్దవిరోజి సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఆయన అకాల మరణానికి తీవ్ర విచారణ వ్యక్తం చేశారు. రానున్న రోజులలో ఆయన ఆశయాలను కొనసాగించాలంటే సీపీఐ పార్టీ ద్వారా ఆయన పేరు మీద ఉద్యమాలు కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆయన ఆశయాలు కొనసాగించడమే లింగ కాలు పెద్దవిరోజుకి నిజమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని ఆయన పేర్కొన్నారు.

ఎంపీ రాములుకు ఘన సన్మానం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంట్ మెంబర్ పోతుగంటి రాములును, తన పదవీకాలం పూర్తయిన సందర్భంగా బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. సన్మానించిన వారిలో బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, మోతీ కుమార్, ఎలిమెరాము, యాదగిరి రావు, ప్రమోద్ కుమార్, చిక్కొంద్ర చందు, వెంకటేష్, ఆంజనేయులు, బొట్టు శ్రీను, సత్యనారాయణ, పరుశరాములు, జాజుల కృష్ణ, బాల్‌రాజు, కె.శరత్, రంజిత్ కుమార్, సంజయ్, రాము ఉన్నారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ రాములు అజాతశత్రువుగా అందరి మన్ననలు పొందాలని, రాజకీయాల కతీతంగా సమన్వయంతో జిల్లా అభివృద్ధికి పాటు పడ్డారని, 167 కె జాతీయ రహదారిని మంజూరు చేయించాలని, మరో మూడు జాతీయ రహదారులు కూడా మంజూరుకు గ్రీన్ సిగ్నల్ వచ్చిందన్నారు. గద్వాల డోర్నకల్ రైల్వే లైన్ మంజూరు చేయించారని, మూడు కేంద్రీయ విశ్వవిద్యాలయాలు మంజూరు అయ్యాయన్నారు. సోమశిల సిద్దేశ్వరం మధ్యన అద్భుతమైన వంతెన సాధించారని కొనియాడారు. ఇంతటి కమిట్మెంట్ గల రాములు గత ఎంపీల కన్నా భిన్నంగా వందశాతం క్రియాశీలంగా ఉండి అభివృద్ధి చేసి చరిత్ర సృష్టించారని ఆయనను ఘనంగా సన్మానించారు.

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా

అధికారులు చొరవ తీసుకోవాలి

- జడ్పీ చైర్ పర్సన్ బి.శాంత కుమారి



నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందించడంతో పాటు చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలని జడ్పీ చైర్ పర్సన్ బి.శాంత కుమారి అధికారులను ఆదేశించారు. శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఎస్‌జెఆర్ ఫంక్షన్ హాల్‌లో జడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమం, విద్య వ్యవసాయం, విద్యుత్ గ్రామీణ అభివృద్ధి శాఖలకు చెందిన జిల్లా అధికారులు ఎజెండాలో చేర్చిన అంశాలపై చర్చించారు. శాఖల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులు, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు గురించి మాట్లాడారు. పలువురు జడ్పీటీసీలు తమ మండలాల్లో నెలకొన్న వివిధ సమస్యలపై ప్రశ్నించగా, వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యల గురించి అధికారులు వివరించారు. ఇందులోని ప్రధాన అంశాలపై ఆమె మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి అధికారులు కలిసికట్టుగా సాగాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు, కలిసికట్టుగా పనిచేసి జిల్లాను అభివృద్ధి పరచాలని సూచించారు. అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా అధికారులు కృషి చేయాలన్నారు. విద్యా, వైద్యం పేద ప్రజలకు అందేలా అధికారులు నిరంతరంగా కృషి చేయాలన్నారు. ప్రతి గ్రామంలో నాణ్యమైన 24గంటల విద్యుత్ నిరంతరంగా విద్యుత్ అందేలా అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అచ్చంపేట పట్టణంలో వివిధ శాఖల్లో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చే ప్రస్తుత ఏజెన్సీను తొలగించి స్థానిక పౌరులకు ఉద్యోగాలు అందేటట్లు చూడాలన్నారు. ఫారెస్ట్ అధికారులు అడవే ఆధారంగా జీవించే స్థానిక ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా చూడాలన్నారు. రైతుల నుండి 100శాతం వరి కొనుగోలు జరగాలన్నారు. ఏ ఒక్క రైతు ఇబ్బందులకు గురికాకుండా చూడాల్సిన బాధ్యత అధికారిక యంత్రాంగంపైనే ఉంటుందన్నారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు రసాయనక ఎరువులు తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచేలా చూడాలన్నారు. రైతులకు జీనుగా విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం ఈదురు గాలుల వల్ల కరెంటు తీగలపై చెట్లను పడకుండా ముందస్తుగానే తొలగించాలన్నారు. నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు మాట్లాడుతూ స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజల సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు జిల్లా పరిషత్ కార్యాలయానికి సొంత భవనం లేదని సొంత భవనం ఉండేలా ఏకవాక్య తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, పలువురు జడ్పీటీసీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బీసీజీ టీకాపై ఒక్క రోజు శిక్షణ

- ఇంటింటి సర్వేతో గుర్తింపు
- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్



నవతెలంగాణ-కందనూలు

జిల్లా కలక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పెద్దలకు టీబీ వాక్సినేషన్ కార్యక్రమ నిర్వహణపై జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులకు, పర్యవేక్షణా అధికారులకు, ఆశా నోడల్ పర్సన్స్‌కు, టీబీ నోడల్ పర్సన్స్‌కు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాల్లోని పెద్దలకు ఉచితంగా బీసీజీ వ్యాక్సినేషన్‌కు వీలుగా అవసరమైన కార్యాచరణ చురుకుగా సాగుతోందనీ, ఇప్పటికే వివిధ స్థాయుల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు, వెల్‌నెస్, వ్యాక్సినేషన్ కేంద్రాల్లో వాక్సిన్ ఇచ్చేలా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎవరెవరికి ఇవ్వాలనేది ఇంటింటి సర్వే ఆదారంగా గుర్తిస్తామన్నారు. శిక్షణ కార్యక్రమంలో అజహర్ ఎస్‌ఎంఓ, డా.మహేష్, డా.భానుకిరణ్, డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెంట్స్ వైద్యులకు వైద్య సిబ్బందికి ఇంటి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించి, బీసీజీ వాక్సిన్ అర్హులను గుర్తించడం, క్షయ వాక్సిన్ విజయవంతంలో వారి పాత్రపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.వెంకట్ దాస్, డా.భీమ నాయక్, ప్రోగ్రామ్ అధికారులు డా.రవి కుమార్ నాయక్, డా.కృష్ణ మోహన్, డా.లక్ష్మణ్, డా.సాయినాథ్ రెడ్డి, డా.రాజశేఖర్, డా.ప్రదీప్, రేణయ్య, నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



వేసవి క్రీడా శిక్షణా శిబిరాల సందర్శించిన

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్) జిల్లా కలెక్టర్, నాగర్‌కర్నూల్ వారి ఆదేశానుసారం జిల్లా యువజన, క్రీడా శాఖ నాగర్‌కర్నూల్ జిల్లా వారి ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ 10 గ్రామీణా ప్రాంతాలలో మే 1 నుంచి ప్రారంభమైన వేసవి క్రీడా శిక్షణా శిభిరాలను జిల్లా యువజన, క్రీడల అధికారి వి.సీతారాం శనివారం జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్ బిజ్నేపల్లిలో కరాటే మాస్టర్ రవి కుమార్, స్వాతిల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కరాటే సెంటర్, జిల్లా పరిషత్ హైస్కూల్ గ్రౌండ్‌లో ఆర్.మలేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అథ్లెటిక్ సెంటర్లను సందర్శించారు. ఈ కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులతో జిల్లా యువజన, క్రీడల అధికారి మాట్లాడుతూ కరాటే అనేది ముఖ్యంగా ఆత్మరక్షణ కోసం ఉపయోగించుకునేది. మానసిక ఒత్తిడి దూరం చేయడం, శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, ఆత్మస్థైర్యాన్ని నింపడం కరాటేలో ఓ భాగం. నేటి సమాజంలో మగవారికే కాదు ఆడవారికి కూడా కరాటే ఎంతో అవసరమని శిక్షణా పొందుతున్న విద్యార్థులకు తెలిపారు.

లైసెన్స్ గల డీలర్లతో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి ఎం.చంద్ర శేఖర్





నవతెలంగాణ-కందనూలు

రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్సు గల డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయవలెనని, కొనుగోలు సమయంలో రశీదు తీసుకొని అందులోని వివరాలైన విత్తనా కంపనీ, విత్తన రకం పేరు లాట్ నంబ రు, గడువు తేది, డీలరు సంతకం వంటి వివరాలు విధిగా సరి చూసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎం.చంద్రశేఖర్ తెలిపారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తూ మే 24 నుంచి 31 వరకు రాష్ట్ర వ్యవసాయ సంచాలకులు, తెలంగాణ ప్రభుత్వం వారి ఆదేశానుసారం గ్రామాలలో వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సూచనలు చేసారు. లూజు విత్తనాలు, పగిలిన ప్యాకెట్లు, డబ్బాల విత్తనాలు కొనుగోలు చేయకూడదన్నారు. అలాగే విత్తన ప్యాకెట్ / సంచి / డబ్బాలపై సీలు వున్నదా లేదా అని సరిచూసుకోవాలన్నారు. ప్యాకెట్లపై ముద్రించిన సమాచారంతో బిల్లులోని సమాచారాన్ని సరిచూసుకోవాలన్నారు. బీటీ కాటన్ విత్తనా ప్యాకెట్లపై జీఈఏసీ అప్రూవల్ నంబరు, తేది తదితర సమాచారంతో మన ప్రాంతంలో సాగుకు అనువైనదో కాదో సరి 1 చూసుకోవాలన్నారు. రైతులు నాణ్యమైన, ఈ ప్రాంతంలో అధిక దిగుబడి వచ్చే మంచి రకాలను ఎంచుకోవలన్నారు. రైతుల యొక్క అవసరాలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ ఎటువంటి లైసెన్సులేకుండా, బిల్స్ ఇవ్వకుండా ఎవరైనా విత్తనాలను అమ్మడానికి ప్రయత్నిస్తే వెంటనె వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ప్రత్తి పంటలో గడ్డి మందును తట్టుకునే రకాలున్నాయని ఎవరైనా పురుగు మందులు విక్రయించినా, వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. బీటీ-3 గా పిలవబడే ఈ రకమైన విత్తనాలకు భారత ప్రభుత్వ అనుమతి లేదని ఈ రకమైన విత్తనాల తయారీ, అమ్మకము నిషేధం, చతరీత్యా నేరం అమ్మినవారితో పాటు కొన్నవారు కూడా బాధ్యులవుతారన్నారు.

వెల్దండ : రైతులు విత్తనాల ఎంపికలో అప్రమత్తంగా ఉంటూ మెలకువలు పాటించాలని వెల్దండ మండల వ్యవసాయ అధికారి మంజుల అన్నారు. శనివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొట్ర, నగరగడ్డ తండా, పెద్దాపూర్, బర్కత్ పల్లి, తిమ్మినోనిపల్లి, పోతేపల్లి, గొల్లోనిపల్లి గ్రామాలలోనీ రైతు వేదికలలో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వానాకాలం 2024 సీజన్‌కి సంబంధించి విత్తన కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశాలలో ఆయా గ్రామాల సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సురేష్, అనిత, గణేష్, రైతులు పాల్గొన్నారు.

బిజినేపల్లి : వానాకాలం సీజన్‌లో అత్యధికంగా సాగు చేసే పత్తి విత్తనాల కొనుగోలులో నకిలీ పారిన పడకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో నీతిరెడ్డి అన్నారు. మండలంలోని ఖానాపూర్‌లో శనివారం నకిలీ విత్తనాలను కొనుగోలు చేయకుండా గుర్తింపు ఉన్న డీలర్ల వద్ద రసీదులు తీసుకుని కొనుగోలు చేయాలని సూచించారు. ఆమె వెంట ఏఈఓ శారద, తదితరులు ఉన్నారు.

కోడేరు : ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కోడేరు మండల వ్యవసాయ అధికారి ఆర్.శ్రీరామ్ అన్నారు. కోడేరు, ముత్తిరెడ్డిపల్లి గ్రామాలలో శనివారం వ్యవసాయ అధికారి ఆర్‌శ్రీరామ్, సీఐ మహేష్, కోడేరు మండల ఎస్సై కురుమూర్తి, పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్‌లు కలిసి మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు.

తిమ్మాజిపేట : నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి కమల్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న విత్తన దుకాణదారుల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారులు సాయిరాం, తదితరులు ఉన్నారు.

పెద్దకొత్తపల్లి : మండలంలో ఫర్టిలైజర్ షాపుల ను పురుగుమందుల షాపులను శనివారం మండల వ్యవసాయ అధికారి శ్రీరామ్, ఎస్ఐ సతీష్ ఆకస్మిక తనఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి ఎస్సై సతీష్, ఏఓఎస్‌లు ముజీబ్, జానకిరామ్, శిరీష, పీసీ పుట్టపాగ సంపత్ కుమార్ పాల్గొన్నారు.







రాములు కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని చెర్కూర్ గ్రామానికి చెందిన గడిగ రాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. శనివారం మృతుడి కుటుంబ సభ్యులను మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మా ముదిరాజ్ , మాజీ ఎంపీటీసీ భీమయ్య గౌడ్‌లు పరామర్శించి వారి రూ.4వేల ఆర్థిక సాయం, క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మైసయ్య, బచ్చలకూర శ్రీను, లాలయ్య, రాజు, యం.డి.ఆలీ, కుమారు, శ్రీను, వెంకటయ్య, వెంకటయ్య, జంగయ్య, పెంటయ్య, మల్లయ్య, జంగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని మమ్మాయి పల్లిలో మా అమ్మాయి పెళ్లి గ్రామానికి చెందిన యూసుఫ్(35) అనే యువకుడు గుండెపోటుతో శనివారం ఆకస్మిక మృతి చెందడంతో బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ బాలరాజ్ గౌడ్, రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుంటూబానికి సంపాదించి పోషణ చేసే వ్యక్తి ఆకస్మిక వృత్తితో కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. యూసుఫ్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ హరిచరణ్ రెడ్డి, నాయకులు గంగనమోని రాములు, ఇండ్ల శ్రీనివాసులు, సలీం, గిరిజా శంకర్, జహంగీర్, తదితరులు ఉన్నారు.

శనేశ్వర స్వామి సేవలో ఉజ్జయిని పీఠాధిపతి

నవతెలంగాణ-బిజినేపల్లి

మండలంలోని నందివడ్డెమాన్‌లో గల శ్రీసార్థ సప్త శనీశ్వర దేవాలయంలో శనివారం తెల్లవారుజామున ఉదయకాల సేవలో ఉజ్జయిని పీఠాధిపతి ఉజ్జయిని సదర్మ సింహ జగద్గురు సిద్ధ లింగ రాజదేశికేంద్ర శివాచార్య భగవత్పాదులు శనీశ్వర మహాస్వామి స్వామి వారికి ప్రత్యేక తిలతైలా అభిషేక పూజలు ఆలయ ప్రధానఅర్చకులు గవ్వమఠం విశ్వనాథ శాస్త్రి, శ్రీశైలదేవస్థాన ఉప ప్రధాన అర్చకులు గవ్వమఠం శ్రీశైలం ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. పీఠాధిపతి స్వామి వారికి పూర్ణకుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. పీఠాధిపతి స్వామి వారిచే నువ్వుల నూనె, జిల్లెడుపూలు, ఆకులు జమ్మిఆకు, నవధాన్యాలు, జలాభిషేక పూజలు స్వామి వారిచే విశేషంగా నిర్వహించారు. అనంతరం బ్రహ్మసూత్రముగల పరమేశ్వరుని నందీశ్వరుని దర్శించారు. ఈ ప్రాంత భక్తులు స్వామివారిని కొలిసిన వెంటనే జన్మ రిత్యా, గోచార రిత్యా ఉన్న అర్థాష్టమశని, అష్టమశని, ఏలినాటిశని గ్రహదోష పరిహారం చెంది, విశేష ఫలితాలను శనీశ్వరస్వామివారు భక్తులకు అనుగ్రహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు గవ్వమఠం ఉమ్మయ్య, శాంతికుమార్, మల్లికార్జున్, జయంత్, సాయి సృజన్, విశ్వ ఆరాధ్య, ఆలయ చైర్మన్ వి.గోపాలరావు కమిటీ సభ్యులు, అడ్వకేట్ వీరశేఖరచారి, ప్రభాకర్, పుల్లయ్య పాల్గొన్నారు.

అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులు తమ హక్కును పొందాలి

- సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత



నవతెలంగాణ-కందనూలు

అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులు కార్మిక చట్టాలు, హక్కులపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత తెలిపారు. శనివారం నాగర్‌కర్నూల్ మండలంలోని ఎండబెట్లలో కార్మికులు మహిళలతో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంఘటిత రంగంలోని కార్మికులను వివిధ సాంఘిక సంక్షేమ చట్టాలు, పరిపాలనా కార్యక్రమాలు మరియు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ప్రకారం ప్రయోజనాలను పొందేందుకు పేదల హక్కులకు భంగం కలిగినపుడు వారికి ఉచిత న్యాయ సలహాలు, న్యాయసేవలు అందించేందుకు జిల్లా, మండల స్థాయిలో న్యాయసేవాధికార సంస్థ పనిచేస్తోందన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులు తమ పేర్లను ఈ శ్రమ్ పోర్టల్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కార్మికులకు లభించే పథకాలు, నష్టపరిహారం వంటివి పొందేందుకు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మహిళలు, పిల్లలు, ఎస్సీ, ఎస్టీలు, వికలాంగులు, కార్మికులు న్యాయ సేవలు పొందాలన్నారు. సుదీర్ఘకాలం పాటు కోర్టుల చుట్టూ తిరగకుండా అన్నిగ్రామాల్లో చట్టాలపై అవగాహన కల్పించేలా న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంలో నేరానికి శిక్ష పడాలనే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారని, ఇప్పుడు నేరస్తులకు శిక్షతో పాటు బాధితులకు సత్వర న్యా యం అందించేందుకు న్యాయ అధికార వ్యవస్థ పని చేస్తోందన్నారు. చిన్నచిన్న వివాదాలను లోక్అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని ఆమె తెలిపారు. అనంతరం ఆమె నాగర్‌కర్నూల్‌లోని సబ్ జైలును పరిశీలించి, జైల్లో ఉన్న 23 ఖైదీలకు అందుతున్న సదుపా యాలను ఆమె జైలర్ నాగరాజ్‌తో అడిగి తెలుసుకు న్నారు. కార్యక్రమంలో రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, ఇతర న్యాయవాదులు పాల్గొన్నారు.

బీసీలకు 34శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్

కందనూలు : తెలంగాణ ప్రభుత్వం త్వరలో నిర్వహించే స్థానిక ఎన్నికలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలని ఉమ్మడి పాలమూరు జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు డాక్టర్ కాళ్ళ నిరంజన్ డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ ఓట్లను తమ పార్టీకి అనుకూలంగా వేయించుకొని ప్రస్తుతం బీసీ రిజర్వేషన్లు 22శాతం రిజర్వేషన్లకు కుదించి ఎన్నికలు నిర్వహించడానికి సన్నద్ధమవుతుందని తక్షణమే గతంలో ఉన్న 34శాతం రిజర్వే షన్లు కల్పించి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం విస్మరించి బీసీలకు సరైన న్యాయం చేయకుండా 50శాతం వరకు రిజర్వేషన్లు పెంచవలసి ఉండగా పెంచకుండా గతంలో ఎన్టీఆర్ హయాంలో ఏర్పడిన స్థానిక సంస్థల బీసీల రిజర్వేషన్లు 34శాతం యథావిధిగా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం పెరిగిన బీసీ జనాభకు 50శాతం రిజర్వేషన్లు పెంపుదల తప్పని సరిగా కాంగ్రెస్ గుర్తించాలని బీసీలను చూడకుండా బీసీలకు రాజ్యాధికారం కల్పించే విధంగా పార్టీ కృషి చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, నిరంజన్ యాదవ్, సుధాకర్ గౌడ్, గంగోజీ, కొట్ర శ్రీనివాసులు, ఉన్నారు.

వానకాలం సాగుకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నవతెలంగాణ-అచ్చంపేట

వానకాలంలో సాగు కావలసిన విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు అన్నారు. శనివారం పట్టణంలోనీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐ(ఎం) మండల కార్యదర్శిల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ అందుబాటులో వానకాలంలో సాగుకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని కోరారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని నకిలీ విత్తనాలను అరికట్టాలని ప్రభుత్వానికి సూచించారు. రాష్ట్రంలో ఏటా నాలుగు, ఐదు లక్షల ఎకరాలలో పంటలు దెబ్బతింటున్నాయని, నకిలీ విత్తనాల చట్టం లేకపోవడంతో రైతులు నష్టపోతున్నారన్నారు. వ్యవసాయ శాఖ శాస్త్రీయంగా వ్యవసాయ ప్రణాళికను రూపొందించి, అమలు చేయాలని, అప్పుడే రైతులకు దిగుబడి పెరుగుతుందన్నారు. సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశా నాయక్, మండల కార్యదర్శి మల్లేష్, బల్మూరు మండల కార్యదర్శి శంకర్ నాయ క్, ఉప్పునుంతల మండల కార్యదర్శి చింతల నాగరాజు, పార్టీ నాయకులు గుండె మల్లేష్, పాల్గొన్నారు.



8వ తేదీ జాతీయ లోక్ అదాలత్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జూన్ 8న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయమూర్తి తెలిపారు. శనివారం కోర్టు ఆవరణలో నిర్వహించిన పోలీసు అధికారుల సమావేశంలో జిల్లా న్యాయమూర్తి మాట్లాడారు. రాజీ కాతగిన క్రిమినల్ కేసులలో ఇరు వర్గాల వారిని రాజీ కుదిర్చి ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలన్నారు. రాజీ మార్గమే రాజమార్గమని, సాక్షిదారులు కోర్టుల చుట్టూ తిరిగి డబ్బులు, సమయం వృధా కాకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించేందుకు సహకరించాలన్నారు. ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించి తెలంగాణ రాష్ట్రంలోనే ప్రథమ స్థానం నిలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సమావేశంలో అదనపు ప్రథమ స్థాయి న్యాయమూర్తి ఉదయ్ కుమార్, డీఎస్పి సత్యనారాయణ, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ త్రిపాఠి, ఏపీపీలు సృజన, భవాని, సీఐ భీమ్ కుమార్, స్టేషన్ ఎస్సైలు, కానిస్టేబుళ్ల లోక్ అదాల సిబ్బంది పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఆవు మృత్యువాత

నవతెలంగాణ - మల్దకల్



మండలం పరిధిలోని కుర్తిరావుల చెరువు గ్రామంలో శుక్రవారం సాయంత్రం భారీగా ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం ఈదురు గాలులు వీచిన సమయంలో కుర్తిరావుల చెరువు గ్రామ సూర్యగౌడ్ కి సంభందించిన ఆవు తన పంట పొలంలో ఒక్కసారిగా భారీ పిడుగు పడడంతో ఆవు మరణించందని బాధితుడు తెలిపారు. దీన్ని విలువ సుమారు 50 వేలు వుంటుందని తెలిపారు.విషయం తెలిసిన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కె.భగవంతు, కర్ణాకర్ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేశారు.రైతు సూర్యగౌడ్ గారికి ప్రభుత్వ ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కే భగవాన్ కరుణాకర్ కోరుకుంటున్నారు ఈ సంఘటన తెలిసిన వెంటనే కాంగ్రెస్ నాయకులు అక్కడికి చేరుకొని ఆయనకు చాలా బీద కుటుంబమని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది

బీచుపల్లి జాతరలో భక్తుల సందడి



నవతెలంగాణ - ఇటిక్యాల

బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని శ్రీ ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాలు భాగంగా శనివారం భక్తులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు. అదేవిధంగా జాతర సందర్భంగా ...వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కృష్ణా నదిలో పవిత్ర పుణ్య స్థానాలు ఆచరించి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి భక్తులు దానంగం పెట్టి నైవేద్య సమర్పణ చేసుకున్నారు. పుణ్యక్షేత్రం లోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. జాతరకు వచ్చిన భక్తులకు ఇటిక్యాల ఎస్ఐ వెంకటేష్, కోదండపురం ఎస్ఐ, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

పోలీసుల ఉదారత

- రహదారిపై గుంతలకు మట్టి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ పట్టణానికి సమీపంలోని కట్టకింది తిమ్మప్ప దేవాలయం నుంచి సిక్స్ వే వరకు ఉన్న గుంతలకు మట్టి తరలించి ఉదారతను చాటుకున్న పోలీసులు.బీటీ రహదారిపై మోకాటి లోతు గుంతలు పడటంతో వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకొని ఎస్సై విజయభాస్కర్ శుక్రవారం గుంతలకు మట్టి తరలించడంతో పాటు జెసిబి సహాయంతో చదును చేయించారు. బీటీ రోడ్డు రెన్యువల్ చేయాల్సిన అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ఎస్సై గుంతలకు మట్టిని తరలించడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోయినా పోలీస్ శాఖ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గుంతలకు మట్టి తరలించడంతో ఎస్సై, సిబ్బందికి వాహన చోదకులు పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల కళాశాలలో ఆలూరు విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - గట్టు

ఇటీవల నిర్వహించిన వివిధ గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలూరు విద్యార్థులు సత్తా చాటి మొత్తం 11 మంది విద్యార్థులు సీట్లు సాధించారని ప్రధానోపాధ్యాయులు ఈ ఎన్ భాస్కర్ పాపన్న ఒక ప్రకటన లో తెలిపారువిద్యార్థులను సతీష్ చంద్ర, రాజేష్, యువరాజు, మధుసూదన్ ఉపాధ్యాయులు అభినందించారు.

లూజ్ విత్తనాలను కొనుగోలు చేయరాదు



నవతెలంగాణ - అలంపూరు

అలంపూర్ మండల పరిధిలోని బైరంపల్లి, కోనేరు గుందిమల్ల గ్రామాలలో శనివారం వ్యవసాయ అధికారులు విత్తనాలు కొనుగోళ్ళ లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని అనిత మాట్లాడుతూ లూజ్ గా ఉన్న సంచులలో ఉన్న విత్తనాలు కొనుగోలు చేయరాదని, తప్పని సరిగా గుర్తింపు పొందిన అధీకృత డీలర్ దగ్గరే మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసిన దుకాణం నుంచి తప్పని సరిగా రశీదు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో అనుమతులు లేకుండా లూజు విత్తనాలు అమ్మితే వ్యవసాయ అధికారులకు సమాజం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సాయిరామ్, అనిత, శిరీష, నీలిమ ఆయా గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎల్వోసీ లెటర్ అందజేత

నవతెలంగాణ - మల్దకల్



మండల పరిధిలోని బిజ్వారం గ్రామానికి చెందిన బి గోవర్ధన్ సన్నాఫ్ బి నగేష్ కు మెరుగైన వైద్యం చికిత్స నిమిత్తం మంజూరైన లక్ష 50 వేల ఎల్వోసీ లెటర్‌ను గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గోవర్ధన్‌కు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్దకల్ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ జడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి బండి చిన్న తిమ్మన్న, బిజ్వారం గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేసి తమ పొలంలో నాటినప్పుడే మంచి పంట దిగుబడులు వస్తాయని జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్ అన్నారు. శనివారం గద్వాల మండలం చెనుగోనుపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనాల కొనుగోలులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ గుర్తింపు పొందిన అధీకృత డీలర్ల దగ్గరే విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. విడిగా ఉన్న సంచుల్లోని విత్తనాలను కొనుగోలు చేయరాదని, సంబంధిత కంపెనీ లేబుల్ ఉన్న ప్యాకెట్లను కొనాలని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రంగా ఉంచుకుంటే ఒకవేళ నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి రానప్పుడు సంబంధిత డీలర్లపై చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.



నకిలీ విత్తనాలు అమ్మే వారి గురించి రైతులు, ఇతర పౌరులు ఎవరైనా సరే సమాచారం ఇస్తే వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్ యంత్రాంగం సహాయంతో వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

నకిలీ విత్తనాలు నాటితే పంట కోసం నాలుగైదు నెలలు పొలంలో కష్టపడి ప్రయోజనం ఉండదన్నారు. అందుకే ముందు జాగ్రత్తగా విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వ్యవసాయ అధికారులు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అవగాహన కార్యక్రమానికి వచ్చిన రైతులందరూ తమ గ్రామంలోని మిగతా రైతులకు కూడా ఇక్కడ తెలియజేసిన అంశాలు చెప్పి అందరూ మంచి పంటలు సాగు చేసుకునేలా సహకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో రైతులకు విత్తనాల కొనుగోలు, ఇతర అంశాలపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు నాయక్, ఏ డి ఓ సంగీతలక్ష్మి, ఏవో ప్రతాప్ కుమార్, ఏఈఓ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి : సీఐటీయూ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న రెగ్యులర్, ఆర్టిజన్స్, మరియు పిస్ రేట్,సెక్యూరిటీ గార్డ్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో డిఈ కార్యాల యంలో సబ్ ఇంజనీర్ మహేష్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యద"ర్శులు ఏ. వెంకట స్వామి, వీవీ నరసింహ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఆర్టిసన్ అన్ మెన్ పీస్ రేట్ మరియు సెక్యూరిటీ గార్డ్ కార్మికుల సమస్యలపై యూనియన్ గా 26.02.2024న యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చామని కానీ ఇంతవరకు సమస్య పరిష్కారం కాలేదని ఇప్పటికైనా కార్మిక వర్గ సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడి సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఆర్టిజన్ కార్మికులందరికీ విద్యా అర్హత ను బట్టి జేఎల్ఎం జేపిఎ జూనియర్ అసిస్టెంట్, ఆఫీసు సభార్డినేట్ , సబ్ ఇంజనీర్ తదితర రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ ఇవ్వాలన్నారు. అన్ మ్యాన్ వ్యవస్థను రద్దు చేసి అట్టి కార్మికులను సంస్థలో విలీనం చేసుకుని రెగ్యులరైజ్ చేయాలని,ఒకే సంస్థ ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పీస్ రేట్ కార్మికులకు సంబంధించి వారి యొక్క సేవలను గుర్తించి సంస్థలో విలీనం చేసుకుని ఆర్టీ సన్స్ గా గుర్తించాలన్నారు. అంతలోపు కనీస వేతనం జీవో అమలు చేసి కనీస వేతనాలు ఈఎస్ఐ పిఎఫ్ మరియు మెడికల్ క్రెడిట్ కార్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగులకు సంబంధించి విద్యుత్ సంస్థలో ఉద్యోగులకు ఈపిఎఫ్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని 1/07/2023 డి ఎ ఏరియర్స్ మరియు 1/01/2024 డి ఏ వెంటనే విడుదల చేయాలన్నారు. కారుణ్య నియామకాల్లో పాత నిబంధనల ప్రకారం విద్యా అర్హత కు తగ్గ ఉద్యోగం ఇవ్వాలని, గతంలో జరిగిన 2010,2014,2018 పిఆర్సి లలో ప్రతి క్యాడర్ యొక్క టైం స్కేల్ను పెంచి అమలు చేశారు. కానీ 2022 పీఆర్సి లో టైం స్కేల్ పెంచకుండా 2018 సంవత్సరంలో ఉన్న స్కేల్ ని పొందుపరిచారని దీనివల్ల 1/4/2022 తర్వాత ఉద్యోగం పొందిన ఉద్యోగులకు తీరని నష్టం జరిగిందని కావున వెంటనే 2022 పి ఆర్ సి నీ పునర్ సమీక్షించాలని, ఉద్యోగులందరికీ ఆర్టీసీ తరహాలో కోటి రూపాయల టర్మ్ ఇన్సూరెన్స్ చేయించాల ని డిమాండ్ చేశారు విద్యుత్ కార్మికుల సమస్యలను కాలయాపన చేయకుండా, సకాలంలో పరిష్కరించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.



విజయవర్ధిని ఆయిల్ మిల్లును పరిశీలన

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి



నవతెలంగాణ - ఇటిక్యాల

రైతుల చిరకాల వంచ అయినటువంటి విజయవర్ధిని ఆయిల్ మిల్ ను త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు. శనివారం అలంపూర్ నియోజకవర్గం లోని ఎర్రవల్లి మండల లో బీచుపల్లి దగ్గర ఉన్న విజయవర్ధిని ఆయిల్ మిల్లును రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షనటువంటి విజయవర్ధిని ఆయిల్ మిల్ లో ఉన్నా పురాతన సామాగ్రిని తొలగించి అత్యధి క అత్యాధునికమైన సాంకేతిక పరిజ్ఞానం కలిగినటువంటి యంత్రాలను 150 కోట్ల రూపాయలతో కొనుగోలు చేసేందుకు నిధులు సైతం మంజూరు చేయడం జరిగిందని డాక్టర్ చిన్నారెడ్డి అన్నారు.

ఈ ఆయిల్ యొక్క సామర్థ్యము పదివేల ఎకరాలలో రైతులు పండించి నటువంటి పంటను ఆయిల్ గా మార్చే సామర్థ్యం గలదిగా చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే నడిగడ్డ ప్రాంతంలో దాదాపుగా 6000 ఎకరాలలో పంట విస్తీర్ణం చేయడం జరిగిందని, సమీప ప్రాంతాలైన నాగర్కర్నూల్, వనపర్తి తదితర ప్రాంతాల లో రైతుల పండించిన పామాయిల్ గెలల ను ఈ ఆయిల్ మిల్క్ తరలించే అవకాశం ఉంటుం దని ఆయన అన్నారు. నాటి మాజీ మంత్రి సమరసిం హారెడ్డి ఆకాంక్ష మేరకు నడిగడ్డ ప్రాంతంలో ఆయిల్ మిల్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రావడం నాటి ముఖ్యమంత్రి నేరుమల్లి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయిల్ మిల్లు ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కు తుందని అన్నారు. కొన్ని అనివార్య కారణాలవల్ల ఆయిల్ మిల్లు మూతపడడం జరిగిందని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్ష మేరకు అతి త్వరలో పునర్ నిర్మాణం చేసి ఉపయోగములోకి కు తీసుకొస్తామని అన్నారు. ఈ ఫామ్ ఆయిల్ పంటల దిగుబడి ద్వారా ఒక రైతు సంవత్సరానికి లక్షల రూపాయలలో దిగుబడి తీయచ్చు అన్నారు.ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నారెడ్డి వెంట పెబ్బేరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ బిచ్చారెడ్డి, శ్రీరంగాపూర్ మండలం జెడ్పిటిసి రాజేంద్రప్రసాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ వర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎదురుగాలులు ఉరుము మెరుపుల పట్ల ప్రజలు జాగ్రత్త



గట్టు: మండల పరిధిలోని అక్కడక్కడ పలుచోట్ల వర్షాలు కురుసున్నాయి వర్షాల పట్ల ప్రజలు రైతులు అప్రమ త్తంగా ఉండాలి అలాగే ప్రజ లకు అండగా ఉండే ఎద్దులు పశువుల ను కూడా సురక్షిత మైన ప్లేస్లలో వాటిని ఉంచాలి. పొలాల్లో ఉండే రైతు లు వర్షాలు కురుస్తున్న సమయంలో కరెంటు పోల్స్ మరియు స్తంభాల వంటి ప్లేస్‌లలో ఉండవద్దు వర్షం కురు స్తున్న సమయంలో పొలాల్లో మోటా ర్ వంటి పంపుసెట్ల దగ్గరికి వెళ్ళవద్దు పొలాల్లో ఉండే రైతుల సురక్షితమైన ప్లేస్ లో ఉండాలన్నారు. అలాగే గ్రామాల లోనే ఉన్న ఉన్న ప్రజలు రైతులు వర్షాలు కురుస్తున్న సమ యంలో కరెంటుకు సంబంధి ంచిన వాటికి దూరంగా ఉండాలి ఎంపీపీ విజయ్ కుమార్ అన్నారు. చిన్న పిల్లల్ని బయటకు వదలొద్దు బయ టకు వదిలిన కరెంటు స్తంభాల వంటి కరెంటు పాస్ అవుతున్న క్రమంలో ప్రమాదాలు జరిగే అవకా శాలు ఉంటాయని ఆయన అన్నారు. కాబట్టి ఎట్టి పరిస్థి తుల్లో చిన్నపిల్లల్ని బయ టికి వదల కండి అలాగే పూరి గుడిసె లో ఉన్నటు వంటి ప్రజలు ప్రమాదం ఎటువైపు నుంచి వస్తుందో తెలియదు కాబట్టి అప్రమత్తంగా ఉండాలి వీలైనంత సురక్షితమైన ప్రాంతానికి వెళ్లాలని ఆయన తెలిపారు

గాలివానకు చెట్లు విరిగే, గుడిసె పాయే

నవతెలంగాణ - మల్దకల్

మల్లకల్ మండలం కేంద్రంలోని కొన్నిచోట్ల అక్కడక్కడ చెట్లు విరిగి పడిపోవడంతో వచ్చిపోయే వారికి అంతరాయం కలగడం జరిగింది నిన్న కురిసిన భారీ గాలివానకు పెద్దపెద్ద చెట్లు విరిగిపడిపోవడంతో చాలా మటుకు ఆస్తి నష్టం కూడా జరిగింది. మల్లకల్ మండల కేంద్రంలోని కుమ్మరి వీధిలో జంగిలిగడ్డ లో గాలి వానకు కరెంటు స్తంభం విరిగింది. కుమ్మరి పుల్లన్న కొడుకు నరసింహ ఇంటిపై పడినది గుడిసె పూర్తిగా కుప్పకూలిపోవడం జరిగింది. గుడిసెలో ఎవరు లేని కారణంగా ప్రాణాపాయం తప్పిందని ఊపిరి పీల్చుకున్న కాలనీవాసులు స్థానిక బ్రహ్మంగారి దేవాలయం సమీపంలో కూడా భారీ చెట్టు పెరిగిపడడంతో ఊరిలోకి పోయే వారికి అది తొలగించే వరకు ప్రజలకు ఇబ్బందిగా మారింది. వర్షం నిలవడంతో వెంటనే వారి వారి ఇంటి ముంగట ఉండే వారు ఆ చెట్టును ఎక్కడెక్కడ తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా చేశారు.అదేవిధంగా నరసింహ ఇంటిపై పడినది గుడిసె పూర్తిగా కుప్పకూలిపోవడం



జరిగింది. గుడిసెలో ఎవరు లేని కారణంగా ప్రాణాపాయం తప్పిందని ఊపిరి పీల్చుకున్న కాలనీవాసులు స్థానిక బ్రహ్మంగారి దేవాలయం సమీపంలో కూడా భారీ చెట్టు పెరిగిపడడంతో ఊరిలోకి పోయే వారికి అది తొలగించే వరకు ప్రజలకు ఇబ్బందిగా మారిందనా ప్రజలు తెలిపారు.

పంటల విత్తనాలపై జాగ్రత్తలు తీసుకోవాలి

- వ్యవసాయ అధికారి రాజశేఖర్

నవతెలంగాణ - మల్దకల్

మండల పరిధిలోని ఎల్కూరు గ్రామ, రైతులకి నాణ్యమైన విత్తనాల కొనుగోలు గురించి అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా వ్యవసాయ అధికారి రాజశేఖర్ గారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ ద్వారా జారీ చేయబడిన లైసెన్స్ గ డీలర్లు వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చెయ్యాలి. కొనుగోలు సమయాలలో తప్పనిసరిగా రసీదు పై విత్తన కంపెనీ , విత్తన రకంపేరు,లాట్ నెంబర్ , డీలర్ సంతకం తప్పకుండ ఉండేలా చూడాలి. లూజ్ సంచులు ,పగిలిన ప్యాకెట్ ,డబ్బాల విత్తనాలు , గడువు ముగిసిన విత్తనాలు కొనుగోలు చెయ్యరాదు. విత్తన ప్యాకెట్ సీల్ ఉన్నదా లేదా . విత్తన ప్యాకెట్ పై ముద్రించిన సమాచా రాన్ని బిల్లులో ఉన్న వివరాలతో సరిచూసుకోవాలి.రైతులు అధిక దిగుబడి వచ్చే మంచి పేరు గల విత్తనాలనే ఎంచుకోవాలి. రైతులకి ఆశలను అదునుగా చేసుకొని గ్రామాలలో తిరుగుతూ , ఎలాంటి లైసెన్స్ లేకుండా ఎలాంటి బిల్స్ లేకుండా ఎవరైనా విత్తనాలు రైతులకి అమ్మకానికి చూస్తే వెంటనే



వ్యవసాయ అధికారులకి సమాచారం అధించగలరు. ఇలాంటి వారి వద్ద విత్తనాలని కొని మోసపోవద్దు రైతులకి తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పత్తి విత్తనం బోల్ గార్డ్ 2 ప్యాకెట్ ధర 864/- రూపాయలు మాత్రమే.ఈ కార్యక్రమం లో భాగంగా వ్యవసాయ విస్తరణ అధికారి కె కిశోర్ కుమార్, పంచాయత్ కార్యదర్శి మైబీ మరియు రైతులు ఉన్నారు. అదేవిధంగా శనివారం తాటికుంట, శేషంపల్లి, ఆదువి రావులచెరువ , సద్దలోనిపల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఖాజాబాషా , హారిక గ్రామాలల్లో పాల్గొన్నారు.

జింకను కాపాడిన గ్రామస్తులు

- అటవీ అధికారులకు జింక అప్పగింత

నవ తెలంగాణ - నర్వ

నర్వ మండల శివారు ప్రాంతం లోని ఓ రైతు వ్యవసాయ పొలంలోకి వచ్చిన జింక పై శనివారం ఉదయం కుక్కలు దాడి చేశాయి.గాయపడిని జింకను నర్వజక్కన్న పల్లి,రాయికోడ్ గ్రామస్తులు కలిసి జింకను కుక్కల నుండి రక్షించి నర్వ మండల కేంద్రము లోని పశు వైద్యశాల వద్ద వైద్యాధికారి చే ప్రథమ చికిత్స చేయించి జిన్నారం,మరికల్ అటవీశాఖ బీట్ అధికారి నవీన్‌కి అప్పగించినట్లు శంకర్ తెలిపారు.

జక్కన్నపల్లి,నర్వ గ్రామస్తులు వడ్డే లింగన్న,వి వెంకటేష్ లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.నర్వ గ్రామ



శివారులోని ఓరైతు పొలంలో మేత కోసం వచ్చిన జింకపై పొలం దగ్గర ఉన్న కుక్కలు వెంబడించాయి.

అక్కడే పొలం పనుల్లో ఉన్న వారు గమనించి కుక్కల బారినుంచి జింకను కాపాడి అటవీ అధికారికి అప్పగించారు.జింకను అప్పగించిన వారిలో నర్వ,జక్కన్న పల్లి గ్రామస్తులతో పాటు రాయికోడ్ గ్రామ యువకులు మ్యాతరి గోపాల్,బి శివ శంకర్,వెంకటయ్య,రాము తదితరులు ఉన్నారు.



నేషనల్ మిన్స్ కామ్ స్కాలర్షిప్‌కు నిడుగుర్తి విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని నిడుగుర్తి గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాల విద్యార్థులు ముగ్గురు చైతన్య, సాయి చరణ్, శివ కుమార్ జాతీయ స్థాయిలో నిర్వహించే నేషనల్ మిన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్‌కు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి స్వీట్ తినిపించారు. ఈ సందర్భంగ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు సాధారణ విద్యతో పాటు వారిని పోటీ పరీక్షలను ఎదుర్కొనే విధంగా తయారు చేయడంలో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో, తర్ఫీదుతో బోధన చేశామన్నారు. ప్రతి సంవత్సరం మా పాఠశాల విద్యార్థులు ఈ స్కాలర్ షిప్ పరీక్షకు ఎంపిక కావడం పట్ల చాలా ఆనందంగా ఉందన్నారు. దీని ద్వారా విద్యార్థుల డ్రాప్ ఔట్ కూడా తగ్గుతుందన్నారు. ఈ పరంపరను ఇక పైన కూడా మా ఉపాధ్యాయుల సహకారంతో ఇలాగే కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటప్ప, సలాం, ఆంజనేయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిడుగు పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ- మక్తల్

మక్తల్ మండలం మంథన్ గోడ్ గ్రామనికి చెందిన కురుమూర్తి పిడుగు పాటుకు మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి కురుమూర్తి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో బాల్ రెడ్డి, వావిళ్ళ నరేందర్ రెడ్డి, దాసరి కొండన్న, విజయ్ కుమార్, సతీష్ పాల్గొన్నారు.

ప్రభుత్వ భావనాల పైకప్పులు శుభ్రం



నవతెలంగాణ - ఊట్కూర్

రాబోయే వర్షాకాలం దృష్టిలో ఎంపీడీవో ధనంజయ గౌడ్ ప్రత్యేకంగా మండలంలోని 23 గ్రామపంచాయతీలోని గ్రామాలలో ఉన్న ప్రభుత్వ భవనాలు అంగన్వాడీ సెంటర్ గ్రామపంచాయతీ భవనం జడ్పీహెచ్ఎస్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆయుర్వేది ఆస్పత్రి వైద్య హెల్త్ సబ్ సెంటర్ దాదాపు 111 ప్రభుత్వ భవనాలపై ఉన్న చెత్తాచెదరాన్ని శుభ్రం చేయించారు. అలాగే భవనాల చేతులపై గోడలకు చెట్లు పిచ్చి మొక్కలు ఉన్నట్లయితే వాటిని తొలగించారు. ఎంపీడీవో కార్యాలయంపై కప్పు స్వయంగా ఎంపీడీవో ధనుంజయ గౌడ్‌తోపాటు ఎంపీడీవో కార్యాలయ అధికారులు ఉండి శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో ప్రభుత్వ భవనాలపై ఎలాంటి చెత్త చెదారం ఉండకుండా శుభ్రం చేయించామన్నారు.

అన్ని రకాల టీకలను సకాలంలో పిల్లలకు ఇవ్వాలి

- జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజ



నవతెలంగాణ - ఊట్కూర్

అన్ని రకాల టీకలను సకాలంలో పిల్లలకు ఇవ్వాలని కౌంటర్ ఫైల్‌ను పెట్టుకోవాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శైలజ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఊట్కూర్-ఏ ఉప కేంద్రాన్ని అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రకాల టీకాలను సకాలంలో పిల్లలకు ఇవ్వాలని, కౌంటర్ ఫైల్స్‌ను పెట్టుకోవాలని, రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలను పెంచాలని, సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భవాని, ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, ఆరోగ్య కార్యకర్త శైలజ, ఎన్సీడీ స్టాఫ్ నర్స్ రాజశ్రీ, భానుప్రియ, ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్ క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపణీ



నవతెలంగాణ - ధన్వాడ

జిల్లా క్రీడా ప్రతిపదిక సంస్థ వారి ఆధ్వర్యంలో డీవైఎస్ఓ శెట్టి వెంకటేష్ గారి ఆదేశానుసారం నెలరోజుల పాటు నిర్వహిస్తున్న నెట్‌బాల్ సమ్మర్ కోచింగ్ క్యాంప్‌లో పాల్గొంటున్న 50మంది క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు విక్రమ్ ఆదిత్య రెడ్డి, కోశాధికారి సోహెల్, జిల్లా పరీక్షల విభాగ అధిపతి, బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శెట్టి రమేష్, దాత ప్రవీణ్ రెడ్డి, ధన్వాడ మండల నెట్‌బాల్ సంఘం అధ్యక్షుడు జే.గోవర్ధన్ గౌడ్, ఉపాధ్యక్షులు జే.ఆనంద్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి జే.సుదర్శన్ గౌడ్, క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ యొక్క ఉచిత నెట్‌బాల్ శిక్షణను ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని వారు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో కోచ్ డాక్టర్ రామ్మోహన్ గౌడ్, పీఈటీలు ఉసు రవి, రాజేష్ గౌడ్, తిరుమలేష్, రవికుమార్, రాఘవేంద్ర నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వాటర్ సర్వీసింగ్ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో జిల్లాలోని పోలీస్ వాహనాలను సర్వీసింగ్ చేయడానికి వాటి పరిశుభ్రత కోసం వాహనాల సర్వీసింగ్ ర్యాంప్‌ను ఎస్పీ యోగేష్ గౌతమ్ శనివారం పూజ నిర్వహించి మోటారు స్విచ్ ఆన్ చేశారు. అనంతరం పోలీసు వాహనానికి సర్వీసింగ్ మిషన్ ద్వారా వాటర్ కొట్టి ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని పోలీసు వాహనాలకు ఎలాంటి రిపేర్లు ఉండకుండా చూడాలని వాహనాలు ఏమైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎంప్టీ సెక్షన్ పంపించి మరమ్మతులు చేయించి కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. పోలీసు వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ఈ వాటర్ సర్వీసింగ్ సెంటర్‌ను వాహన



డ్రైవర్లు సద్వినియోగం చేసుకొని పోలీసు వాహనాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు నాగేంద్రుడు, రియాజ్ హుల్ హక్, డీఎస్పీలు లింగయ్య, మహేష్, సీఐలు, ఎస్ఐలు, ఎంటీఆర్ఎస్ఐ శివ శంకర్, ఎంటీ డ్రైవర్స్, ఆర్మడు రిజర్వ్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లాలోని అన్ని గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. వారం రోజుల్లో గ్రామాలన్నీ పరిశుభ్రంగా మార్చాలన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్‌తో కలిసి కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంకా ప్లాస్టిక్ వ్యర్థాలను పూర్తిగా తొలగించడం లేదని, గ్రామ ప్రధాన రహదారులపై మురుగు నీరు నిల్వ ఉంటుందన్నారు. వారంలో ఎన్నిసార్లు రోడ్లను శుభ్రం చేస్తున్నారని కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పులిమామిడి, నర్వ మండల కేంద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్లపైనే ఉంటున్నాయన్నారు. మరికల్ మండల కేంద్రంలోనూ అదే పరిస్థితి కనిపిస్తుందన్నారు. దామరగిద్ద మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థ లేదని, రోడ్ల మీదనే మురుగు నిల్వ ఉంటుందన్నారు. స్వయంగా తానే చూశానని, ఇంతకీ కార్యదర్శులు గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తున్నారా అని నిలదీశారు. ఎక్కడా మొక్కలు కూడా సరిగ్గా లేవని తెలిపారు. నేటి నుంచి వారం రోజుల పాటు గ్రామాల్లో స్వచ్ఛత కనిపించేలా పారిశుద్ధ చర్యలు చేపట్టాలని కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని మండల కేంద్రాలలో రోడ్ల మధ్యలోనే హైమాస్ట్ లైట్లు, విగ్రహాలను ఏర్పాటు చేశారని, అలా చేస్తే బస్సులు, ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని, విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు ఎలా ఇస్తున్నారని, ఇకపై నిబంధనలను కచ్చితంగా పాటించాలని, తప్పుడు అనుమతులు ఇవ్వొద్దన్నారు. మేజర్ గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించి వారి పర్యవేక్షణలో గ్రామాల్లో పరిశుభ్రత పనులు కొనసాగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్ పీ ఓ, జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.





దామరగిద్ద మండలంలో కలెక్టర్ పర్యటన

నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం జిల్లాలోని దామరగిద్ద మండలంలో పర్యటించారు. మండలంలోని ఉడ్మల్ గిద్ద, కాన్‌కుర్తి బాలికల ప్రాథమిక పాఠశాల, కేంద్ర ప్రాథమిక పాఠశాల, లోకుర్తి, ఆశన్‌పల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అయ్యవారిపల్లి పాఠశాలతో పాటు దామరగిద్ద మండల కేంద్రంలోని సి పి ఎస్ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో కొనసాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, నెలాఖరులోపు పనులన్నీ పూర్తి చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ దామరగిద్ద మండల మహిళ సమాఖ్య భవనంలో స్కూల్ యూనిఫాం ల స్టిచ్చింగ్ ను పరిశీలించారు. యూనిఫాంలను వీలైనంత తొందరగా కుట్టాలని మహిళా సమాఖ్య సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో దామరగిద్ద ఎంపీడీవో, పీఆర్ ఏఈ, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై దృష్టి సారించాలి : ఎస్పీ యోగేష్ గౌతమ్



నవతెలంగాణ - నారాయణపేట

పెండింగ్ కేసులపై నెల వారి సమీక్ష సమావేశం, కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలని, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని ఎస్పీ అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని పోలీసు అధికారులతో నెల వారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల గురించి ఎస్పీ అడిగి తెలుసుకొన్నారు. పెండింగ్లో ఉన్న కేసులను తగ్గించేందుకు అధికారులు సమర్థవంతంగా కోర్టు డ్యూటీ అధికారులు సంబంధిత అధికారులతో కలిసి సమన్వయంతో పని చేసి పెంగింగ్ తగ్గించాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటవరకు నమోదైన గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ఏ విధంగా ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి ఏయే అంశాలు క్రోడికరించాలి తదితర అంశాల గురించి వివరించారు. ఎస్సీ, ఎస్టీ, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి, కేసుల చేదనలో అత్యాధునిక టెక్నాలజీ ఉపయోగించాలని, పెరుగుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, ఛాలెంజ్‌గా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. మిస్సింగ్ కేసులను త్వరగా చేదించాలన్నారు. నేరాల నియంత్రణ కోసం నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని, ఆకస్మికంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలన్నారు. అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో తనిఖీ నిర్వహించాలని తెలిపారు. పాత నేరస్తులపై పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేస్తూ వారిని ప్రతిరోజు తనిఖీ నిర్వహించాలన్నారు. అలాగే వర్టికల్, విధులు నిర్వహించే అధికారులకు సిబ్బందికి పలు సూచనలు చేస్తూ వారి పనితనాన్ని మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి గ్రామాలలో పట్టణాలలో ఆయా గ్రామాల విపిఓలు పోలీస్ అధికారులు సిబ్బంది ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని, ప్రజలకు షీ-టీమ్, పోలీసు కళాబృందం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.



సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని గుర్తించాలని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో ప్రదాన కూడల్లలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును తనిఖీ చేసి నిరంతరం వాటిని మానిటర్ చేసేవిధంగా ఒకరిని ఏర్పాటు చేయాలని, నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు దాతలు ముందుకు రావాలని వారికి గ్రామాలలో అవగాహన కల్పించి నూతన సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేవిధంగా చూడాలని తెలిపారు.

వచ్చే నెల జూన్ 8న మెగా లోక్ అదా లత్ ఉన్నందున రాజీ పడే అవకాశం ఉన్న కేసులను ఎక్కువ సంఖ్యలో రాజీ పడేటట్లు కక్షిదారులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు.

ఈ సమావేశంలో డీఎస్పీ ఎన్.లింగయ్య, డీసీఆర్‌బీ ఎస్పీ మహేష్, సీఐలు శివ శంకర్, చంద్రశేఖర్, రాజేందర్ రెడ్డి, సోమ నర్సయ్య, ఎస్ఐలు వెంకటేశ్వర్లు, భాగ్యలక్ష్మి రెడ్డి, శ్రీనివాసులు, కుర్మయ్య, వసంత, కృష్ణదేవ్, మురళీ, ఎంఎ. నవీద్, ఎండి.అబ్దుల్ ఖాదర్, రమ్‌లాల్, వెంకట్, రమేష్, కోర్టు డ్యూటీ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.

రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు

నవతెలంగాణ - నారాయణపేట

న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చీఫ్ ఢిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మీపతిగౌడ్ హాజరై మాట్లా డుతూ రైతుల కోసం ప్రత్యేక చట్టాలు రూపొందించారని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం రైతు నష్టపోయిన పంటకు నష్టపరిహారాన్ని పొందే హక్కు రైతులకు ఎంతైనా ఉందని తెలిపారు. ప్రభుత్వాలు రైతులకు ప్రత్యేకించి చట్టాలను ఏర్పాటు చేసిందన్నారు. సైబర్ నేరాలు, హెల్ప్ లైన్, టోల్ ఫ్రీ నంబర్ 15100 కు ఫోన్ చేయడం వలన న్యాయ సేవాధికార సంస్థ వాళ్ళు ఉచితంగా ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతారని తెలియజేశారు. దామరగిద్ద మండల ఏఈఓ శివజ్యోతి మాట్లాడుతూ రైతులు పండించే పంటల కోసం ప్రత్యేకంగా క్రిమి సంహారక మందులను, పండించిన పంట సంరక్షణ చర్యలను తెలిపారు. టీటీడీ



న్యాయవాది రఘువీర్ యాదవ్ సదస్సులో మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు ప్రజల హక్కు అని తెలిపారు. డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి మాట్లాడుతూ రైతులు మందులు కొనుగోలు చేసేటప్పుడు లైసెన్స్ వున్న షాపులలో మాత్రమే కొనుగోలు చేయాలని, భూసార పరీక్ష పంటలకు రక్ష, ధ్రువీకరించిన విత్తనాలకు ధృఢమైన పంట దిగుబడి రావాలని తెలిపారు. ఈ సదస్సులో దామరగిద్ద పంచాయతీ సెక్రెటరీ తిరుపతి రెడ్డి, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలను కొరత లేకుండా చూస్తాం

- వ్యవసాయ ఏవో గణేష్ రెడ్డి

నవతెలంగాణ - ఊట్కూర్

జీలుగ విత్తనాలు కొరత లేకుండా చూడడానికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏవో గణేష్ రెడ్డి అన్నారు. శనివారం వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఇప్పటివరకు జీలుగ విత్తనాలు 200 ప్యాకెట్స్ వచ్చాయని అవి రైతులకు పంపిణీ చేయడం జరిగిందని మండలానికి 300 ప్యాకెట్లు అలైన్మెంట్ అయిందని మరో 3 00ప్యాకెట్లు అదనంగా తిప్పడానికి పై అధికారులకు నివేదికను పంపించడం జరిగిందన్నారు.

ఆదివారం జీలుగ విత్తనాలు వస్తాయని సోమవారం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. జీలుగ విత్తనాలు కావలసిన రైతులు ఉదయమే రావాలని వీటికిగాను రైతులు సహకరించాలని కోరారు. గతంలో మండలంలో జీలగ విత్తనాలు డిమాండ్ రైతుల నుండి తక్కువగా ఉండేదని ప్రస్తుతం రైతులు జీలగా విత్తనాలు అడగటం జరుగుతుందన్నారు.



విత్తనాలు దొరకక..

జీలగా విత్తనాలు పంపిణీ చేస్తున్నారని తెలుసుకున్న రైతులు విత్తనాల కోసం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఆగ్రో రైతు సేవ కేంద్రానికి రైతులు వచ్చి తీసుకుని వెళ్లారు కొంతమంది రైతులకి విత్తనాలు దొరికాయి. మరో కొంతమందికి విత్తనాలు దొరకకపోవడంతో వ్యవసాయ శాఖ కార్యాలయానికి వచ్చి తమకు జీలగా విత్తనాలు దొరకలేదని అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు. సోమవారం జిల్లగా విత్తనాలు వస్తాయని రైతులకు సూచించారు.

సమస్యలతో స్వాగతం పలుకుతున్న ఏడవ వార్డు

- ఏండ్ల తరబడి పరిష్కారం నోచుకుని సమస్యలు

నవతెలంగాణ - ఊట్కూర్

సంవత్సరాల తరబడి సమస్యలతో కొనసాగుతున్న సమస్యలు మాత్రం పరిష్కారం కాకపోవటంతో సమస్యల చిట్టా దర్శనమిస్తున్నాయి సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పిన అధికారులు గత పాలకులు పెద్దగా దృష్టి పెట్టకపోవడంతో మండల కేంద్రమైన ఊట్కూర్ లోని 7 ఏడవ వార్డులో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే మాదిరిగా నెలకున్నాయని ప్రజలు పేర్కొంటున్నారు. మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని ఏడవ వార్డు దాదాపు 230 కుటుంబాలు ఉన్నాయి. దాదాపు 550 ఓటర్లు ఉన్నాయి. ఏడవ వార్డులో సీసీ రోడ్డు మురికి కాలువ, నీటి సౌకర్యం, పింఛన్లు మంజూరు తదితర సమస్యలు దర్శనమిస్తున్నాయి. ఏడవ వార్డ్‌లోని చౌడేశ్వరి దేవాలయం నుండి కుమ్మరిగేరి వరకు 8నెంబర్ జాకీర్ హుస్సేన్ ఇంటి సమీపం నుండి బీజాపూర్ జమీర్ అలీ ఇంటి సమీప వరకు సీసీ రోడ్ సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందికరంగా మారింది మరోపక్క గాంధీ నగర్ వాటర్ ట్యాంక్ నుండి హనుమాన్ దేవాలయం మెయిన్ బజార్ వరకు గత దాదాపు 20 సంవత్సరాలు క్రితం నిర్మాణం చేసిన సీసీ రోడ్డు ఉండడంతో రోడ్డుపై రాళ్ల తేలటంతో ద్విచక్ర వాహనదారులకు బాటసారులకు రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. వెంటనే ఆయా ప్రాంతాల్లో సీసీ రోడ్లు మంజూరు చేయాలని విధి ప్రజలు కోరుతున్నారు. సికిందర్ కర్నూల్ ఇంటి సమీపం నుండి నారీ గౌడ్ ఇంటి



సమీపం వరకు పాత మురికి కాలువ ఉండడంతో మురికి కలవ శిథిలావస్థకు చేరుకోవటంతో మురికి నీరు కాలువలు నుండి రోడ్డుపై పారే అవకాశం లేకపోవడంతో అలాగే మహిముద్ ఎస్ టీడీ ఇంటి సమీపం నుండి సర్దార్ ఇంటి సమీప వరకు మురికి కాలువ సరిగ్గా లేదని ఉన్న పాత మురికి కాల్వలో చెత్తాచెదారం నుండి నీరు పారలేని పరిస్థితి ఏర్పడింది. వెంటనే నూతన మురికి కాలువలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ముగ్ధంపూర్ చౌరస్తా దగ్గర మెయిన్ రోడ్డుకు ఉన్న మురికి కాలువ పైప్ సరిగ్గా లేకపోవడంతో తరచు చెత్త చదరం నిండి మురికి నీరు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది వెంటనే వీటిని బస్టాండ్‌కు వెళ్లే నూతనంగా ఏర్పాటు చేసిన పెద్ద మురికి కాల్వకు కలెక్షన్ ఇవ్వాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు. షిర్ పూ ఇంటి సమీపంలో మురికి కాలువ సమస్య ఏర్పడిందని వర్షాకాలంలో మరింత ఇబ్బందికరంగా మారుతుందని పేర్కొన్నారు అధికారులు సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నీటి సమస్య..

జక్లేర్‌గేరిలో నేటి సమస్య ఏర్పడింది నిత్యం నీరు తక్కువ వస్తుందని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గతంలో దాదాపు 15 సంవత్సరాల క్రితం వేసిన పైప్ లైన్ ఉండడంతో సంవత్సరాల తరబడి నీరు తక్కువ వస్తున్నాయని ఆ ప్రాంత ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వెంటనే గాంధీనగర్‌లో ఉన్న పైప్‌లైన్‌కు జక్లేర్ గేరికు సంబంధించిన పైప్‌లైన్ కలెక్షన్ ఇవ్వాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు అలాగే ఏడవ వార్డులో ప్రాంతంలో ప్రభుత్వ కుళాయిలు ఏర్పాటు చేయాలని విధి ప్రజలు కోరుతున్నారు. గుంత గేరిలో ఐమాక్స్ లైట్లు అమర్చాలని ప్రజలు కోరుతున్నారు.

పింఛన్లు మంజూరు వేయండి..

ఏడవ వార్డు ప్రాంతంలో మతిస్మితం లేని వారు ఒక్కరు భర్త మరణించిన వారు దాదాపు ఇద్దరు ఉన్నారని, అలాగే ఏళ్ల తరబడి బీడీలు తయారు చేసే కార్మికులు



దాదాపు 50మంది ఉన్నారని, వారందరికీ ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేయాలని తాజా మాజీ నెంబర్ ఇస్మాయిల్ తో పాటు అర్హులైన లబ్ధిదారులు కోరుతున్నారు.

అధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళటం జరిగింది..

సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది. ఏడవ వార్డు తాజా మాజీ వార్డ్ మెంబర్ ఇస్మాయిల్ అన్నారు. గతంలో కొన్ని అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. మిగిలిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లడం జరుగుతుందన్నారు.